

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

ఊరు-వాడ ఎర్రజెండా..



సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపునకు అగ్ర నేతల ప్రచారం

- దండుమైలారం, పోల్కంపల్లి, ఆరుట్ల గ్రామాల్లో రోడ్ షో
- పాల్గొన్న త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్
- ఇబ్రహీంపట్నంలో ఎంఏ గాఫూర్ ఇంటింటి ప్రచారం

ఊరువాడ ఏకమైంది. ఎర్రజెండాను గెలిపించాలని ప్రతిన బూనారు. ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య గెలుపునకు అగ్ర నేతలతో ప్రచారం కొనసాగుతోంది. ఆదివారం ఇబ్రహీంపట్నం లో నిర్వహించిన భారీ రోడ్ షోకు హాజరైన పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ ప్రజల్లో జోష్ నింపారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం నిరాజనం పలికారు. ఇబ్రహీంపట్నం పురవీధులు మారుమోగాయి. సోమవారం త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ విస్తృత ప్రచారం చేశారు. పోల్కంపల్లి, దండుమైలారం గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఆరుట్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చిన ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు.

2, 8లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి







పాలమూరు-రంగారెడ్డి ద్వారా

సాగునీరు ఇచ్చే బాధ్యత నాది



- షాద్‌నగర్ వరకు మెట్రో మార్గాన్ని పొడిగిస్తాం
- షాద్‌నగర్‌లో మెడికల్, పీజీ కళాశాలను ఏర్పాటు చేస్తాం
- లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను చేపడుతాం
- చేవెళ్లలో ఒకే విడుతలో దళితబంధు
- షాద్‌నగర్, చేవెళ్లలో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ-షాద్‌నగర్

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు సాగునీరు ఇచ్చే బాధ్యత తనదే అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. షాద్‌నగర్ వరకు మెట్రో మార్గాన్ని పొడిగిస్తామని సీఎం అన్నారు. రాబోయే ప్రభుత్వం చేవెళ్ల నియోజకవర్గంలో ఒకే విడుతలో

మిగతా 2లో...



భవిష్యత్తు ఎర్రజెండాదే..

త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్

- దేశంలో దుష్పచార పాలన సాగుతోంది
- బీజేపీ గద్దె దించేందుకు ప్రజలు వేచి చూస్తున్నారు
- తెలంగాణ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాలను మార్చనున్నాయి
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే..
- ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్యను గెలిపించాలి

వార్తా మెయిన్ పేజీలో...

నేటితో ప్రచారానికి తెర

- నెల రోజులపాటు ప్రచారాన్ని హోరెత్తించిన పార్టీలు
- జాతీయ, రాష్ట్ర నేతలతో సభలు, రోడ్ షోలు
- నేడు మూగబోనున్న మైక్‌లు, ప్రచార రథాలు
- సాయంత్రం 5 గంటల వరకే అనుమతి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- మొదలైన ప్రలోభాలు.. ఓట్ల కొనుగోళ్లు
- మిగిలిన సమయమే కీలకం



ఎన్నికల ప్రచారం చివరి అంకానికి చేరుకుంది. నెల రోజులుగా మైకులతో, సౌండ్ బాక్సులతో ఊదరగొట్టిన ప్రచారానికి.. నేటి సాయంత్రానికి తెరపడనుంది. సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచార గడువు ముగియనుంది. దాంతో మైక్‌లు, సౌండ్ బాక్సులు మూగబోనున్నాయి. ప్రచార రథాలకు బ్రేక్‌లు పడనున్నాయి. ప్రచారం ముగింపు దశకు చేరడంతో ప్రలోభాలు మొదలు కానున్నాయి.

2లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఎర్రజెండా బిడ్డను గెలిపించుకోవాలి

- సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు మద్దతుగా అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు
- స్కీమ్ వర్కర్లకు శ్రామిక మహిళ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ జి. కవిత పిలుపు



నవతెలంగాణ రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా సంఘాలు, ప్రగతి శీల శక్తులు బలపర్చి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య గెలుపునకు అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు మద్దతు ఇస్తున్నారని శ్రామిక మహిళ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ జి. కవిత తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడారు.. కార్మికుల అండగా నిలుస్తున్న ఎర్రజెండాకు స్కీమ్ వర్కర్లు అందరు మద్దతుగా ఎర్రజెండా బిడ్డ పగడాల యాదయ్యను గెలిపించుకో వాలని పిలుపునిచ్చారు. స్కీమ్ వర్కర్ల సమస్యలు అసెంబ్లీకి తీసుకుపోయి.. సమస్యల పరిష్కారించే సీపీఐ(ఎం) అభ్యర్థి విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యకు చేనేత కార్మికుల మద్దతు

- చేనేత కార్మిక రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నరహరి

నవతెలంగాణ రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా సంఘాలు, ప్రగతి శీల శక్తులు బలపర్చి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య గెలుపునకు చేనేత కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కమిటి మద్దతు ఇస్తోందని చేనేత కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నరహరి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడారు.. చేనేత కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న ఎర్రజెండాకు ఎర్రజెండా బిడ్డ పగడాల యాదయ్యను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీలో చేనేతల సమస్యలపై పోరాటం చేసే అవకాశం కల్పించేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య విజయానికి అందరూ కృషి చేయాలని కోరారు.

పొలిటికల్ టూరిస్టుల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరు

- బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి
- రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

ఎన్నికల సమయంలో వచ్చే ఢిల్లీ, గుజరాత్ పొలిటికల్ టూరిస్టుల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరని ఇక్కడి ప్రజలు చైతన్యానికి మారు పేరని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు సామా ఇంద్రపాల్ రెడ్డి అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఉప్పరపల్లిలో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామ ఇంద్రపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజేంద్రనగర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలుపు తప్పనిసరి అని ఆయన అన్నారు. ఇప్పటికే మూడుసార్లు వరుసగా గెలిచిన ప్రకాష్ గౌడ్ నాలుగో సారి గెలిచి హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా చరిత్ర సృష్టిస్తారని ఆయన అన్నారు. ప్రజల మనిషి కాబట్టే ప్రజలు మూడుసార్లు ఆయనను గెలిపించారని నాలుగో సారి కూడా భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ఎంఐఎం పార్టీ పాతబస్తీకే పరిమితమైన చిన్న పార్టీ అని ఆయన అన్నారు. ఎంఐఎం పార్టీ ఎక్కడ గెలిచిన అక్కడ అభివృద్ధి శూన్యమని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని బిజెపి, కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మవద్దని నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రకాష్ గౌడ్ గెలుపు చారిత్రక అవసరమని ఆయన అన్నారు. మతం పేరుతో రాజకీయం చేసే బీజేపీ పార్టీని ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీని ఢీకొట్టే సత్తా ఏ పార్టీకి లేదని ఆయన తేల్చి చెప్పారు.ఈ ప్రచారంలో స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఊరు-వాడ ఎర్రజెండా..

(మొదటి పేజీ తరువాయి)

ఎర్రజెండా నాయకత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎర్రజెండ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్రంలో మతోన్మాద బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల మధ్య కులమత విద్వేశాలు సష్టించి, కొన్ని రాష్ట్రాల్లో రాజకీయంగా ప్రయోజనం పొందిందని, ఈ క్రమంలోనే భారత రాజ్యాంగాన్ని మార్చే దిశగా దాడి జరుగుతోందని ఆరోపించారు. ధర్నా నియంత్రణ లేదన్నారు. మహిళలకు రక్షణ కరువైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మూత వేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాల మాటే మరిచిందన్నారు. నిరుద్యోగం పెంచి పోషిస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. ఈ తరుణంలో నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు చట్టసభల్లో కమ్యూనిస్టులు లేని లోటు కనిపిస్తోందన్నారు. అసెంబ్లీలో ప్రజాగళం వినిపించేందుకు సీపీఐ(ఎం) పోటీకి దిగిందన్నారు. ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్యను గెలిపించాలని పిలుపునిచ్చారు. కర్నూలు మాజీ శాసనసభ్యులు, సీపీఐఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఏ గఫూర్ ఇబ్రహీంపట్నంలో పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నాయన్నారు. ముస్లిం, మైనార్టీలకు



రిజర్వేషన్లు కల్పించడం లేదని మండి పడ్డారు. మంచాల మండలంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, రాష్ట్ర నాయకులు వెంకట్ రాములు, స్కైలాబ్ బాబు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

యాదయ్యను గెలిపించాలని ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది. నేటితో బహిరంగ ప్రచారాన్ని తెర పడనుంది. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ఇంటింటికీ తిరుగుతూ తనమ పార్టీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలని గుర్తులను చూపిస్తున్నారు బ్యాలెట్ పేపర్‌లో మూడో నెంబర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థి







స్తున్నారు. రాష్ట్ర నాయకత్వం సైతం క్షేత్రస్థాయి శ్రేణులను కదిలిస్తూ ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఈ గడ్డపై మరోసారి సీపీఐ(ఎం) జెండా ఎగరేయాలని రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, జయలక్ష్మి, వెంకట్ రాములు, స్కైలాబ్ బాబు, జిల్లా కార్యదర్శి కడిగల్ల భాస్కర్, రాష్ట్ర నాయకులు పి.జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, కవిత, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, శ్యామ్ సుందర్, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, జగన్, మాజీ జడ్పీటీసీ కవిత, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు ఉన్నారు.

నేటితో ప్రచారానికి తెర

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో నెల రోజులుగా జోరుగా ప్రచారం సాగుతోంది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం జోరందుకున్న ప్రచారం.. నేటితో ముగియనుంది. ఆయా పార్టీల అభ్యర్థులు పెద్దఎత్తున ప్రచారం చేపట్టారు. గల్లీగల్లీ, వాడవాడ, పల్లె పల్లె, పట్టణం అని తేడా లేకుండా అభ్యర్థి మొదలు.. పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర, జాతీయ నాయకులు ప్రచారాన్ని హెూరెత్తించారు. సభలు, సమావేశాలు.. రోడ్ షోలతో ప్రచారంలో జోష్ పెంచారు. ప్రత్యేకంగా ప్రచార రథాలను ఏర్పాటు చేసుకుని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారం నేటితో ముగియనుంది. ఈ రోజు సాయంత్రం 5గంటల వరకు మాత్రమే అనుమతి ఉంది.

కీలక నేతల ప్రచారం

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రతీ నియోజకవర్గాన్ని ఆయా పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రతీ సీటు కీలకం కావడంతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాయి. రాష్ట్ర, జాతీయ నేతలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నుంచి సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు ప్రచారాన్ని నిర్వహించారు. సభలు, ర్యాలీలు, రోడ్ షోలు చేపట్టారు. ఈ పదేండ్లలో చేసిన అభివృద్ధి, మళ్లీ వస్తే చేసే కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ నుంచి జిల్లాలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖర్గే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ముఖ్య నేతలు భట్టి విక్రమార్కతోపాటు ఇతర నేతలు సభలు, సమావేశాల్లో పాల్గొన్నారు. బీజేపీ నుంచి ప్రధాని మోడీ, యూపీ సీఎం యోగి అధిత్యనాథ్, ఇతర ముఖ్య నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. సీపీఐ(ఎం) పార్టీ నుంచి ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, రాఘవులు, త్రిపుర మాజీ సీఎం మాణిక్‌సర్కార్, ఇతర రాష్ట్ర నేతలు ప్రచారంలో పాల్గొన్నారు. ఇలా అన్నీ పార్టీలు ప్రచారాన్ని హెూరెత్తించారు.

ప్రలోభాలకు ప్రణాళికలు

ఇన్ని రోజులుగా ప్రచారం ఎంత చేసినా.. పోలింగ్ కంటే ముందు రెండు రోజులు చాలా కీలకం. ఈ సమయంలోనే పెద్దఎత్తున ప్రలోభాలకు పలువురు తెరలేపే అవకాశం ఉంది. రెండు రోజుల పాటు నగదుతో పాటు మద్యం పెద్దఎత్తున పంపిణీకి సర్వం సిద్ధం చేసుకున్నట్టు సమాచారం.

పాలమూరు-రంగారెడ్డి ద్వారా సాగునీరు ఇచ్చే బాధ్యత నాది

(మొదటి పేజీ తరువాయి)

దళితబంధు అమలు చేస్తామన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ చేవెళ్ల, నియోజకవర్గాల్లో సీఎం కేసీఆర్ పర్యటించారు. ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు అంజయ్యయాదవ్, కాలే యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని మాట్లాడారు..

యాసంగి సాగుకు రైతులకు రైతుబంధు ఇద్దామంటే కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు రైతుల పట్ల ఉన్న కపట ప్రేమ దీంతో రుజువైందని అన్నారు. ధరణి పోర్టల్ 24 గంటల కరెంటు స్కీం లను ఆగం చేస్తామని ముందే చెప్తున్నా కాంగ్రెస్ ఎలా నమ్ముతామని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల హడావిడి చేస్తున్నారని మరి నాటి ఇందిరమ్మ రాజ్యంలో ఏం బాగుపడ్డం ఏం సుఖపడ్డారో చెప్పాలన్నారు. ఎమర్జెన్సీ కరెంట్ కష్టాలు తప్ప ఇందిరమ్మ రాజ్యంలో ఏమి లేదని అన్నారు. తెలంగాణ కోసమే పుట్టిన బీఆర్ఎస్ అని, అన్ని వర్గాల సంక్షేమాన్ని కాంక్షించే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించి గెలిపించాలని అన్నారు. షాద్‌నగర్‌లో మెడికల్, పీజీ కాలేజీలను ఏర్పాటు చేస్తామన్నారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పనులు ఆగడానికి కారణం కాంగ్రెస్ పార్టీ నాయకులే అని, రంగారెడ్డి పాలమూరు ఎత్తిపోతల పథకంపై కేసులు



వేసి అడ్డుకొని ఆలస్యం చేశారని, ఇప్పుడిప్పుడే పనులన్నీ కొలిక్కి వస్తున్నాయని త్వరలోనే మన ప్రభుత్వం రాబోతుందని వచ్చిన వెంటనే లక్ష్మీదేవి పల్లె రిజర్వాయర్ కట్టి తీరుతామని మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుద్ఘాటించారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం తపించే వ్యక్తి అంజయ్య యాదవ్ అని అన్నారు. ఉద్యమం ప్రారంభం నుంచి తన వెంటే నడిచి నమ్మిన బంటు అని, చీమకు కూడా హాని తలపెట్టని మంచి వ్యక్తిత్వం గొప్ప మనసున్న వ్యక్తి అని కొనియాడారు. ఇలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండడం షాద్‌నగర్ నియోజకవర్గం ప్రజల అదృష్టమని అన్నారు. అంజయ్య యాదవ్ లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే షాద్‌నగర్‌కి ఏం కావాలన్నా వస్తుందని సీఎం కేసీఆర్ వివరించారు. మరోసారి అంజయ్య యాదవ్‌ను గెలిపించుకునే బాధ్యత మీదే అని అన్నారు

కాంగ్రెస్ వస్తే అభివృద్ధి ఆగుతుంది : అంజయ్య యాదవ్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పదేండ్లలో సాధించుకున్న అభివృద్ధి ఆగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్య యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నాలుగువేల కోట్లకు పైగా నిధులు సాధించుకొని షాద్ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకున్నామని, మరింత చేసుకోవాల్సింది ఉందని అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని అందరి సంక్షేమాన్ని కోరే బీఆర్ఎస్‌ని ఆదరించి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భీష్వ కిష్టయ్య ఇందిరా, జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కోఆపరేషన్ చైర్మన్ రాజ వరప్రసాద్, వాళ్య నాయక్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, ఎంపీపీ ఖాజా ఇంద్రిస్, కొత్తూర్ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, నాయకులు వంకాయల నారాయణరెడ్డి, బెంది శ్రీనివాస్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే అందరికీ సమన్యాయం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్



నవతెలంగాణ-షాబాద్

కాంగ్రెస్‌తోనే అందరికీ సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. సోమవారం షాబాద్ మండల పరిధిలోని గోపిగడ్డ, ఆస్పల్లిగూడ, యెల్గొండగూడ, చర్లగూడ, బోడంపహాడ్ గ్రామాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇందిరమ్మ హయాంలో భూమిలేని వారికి పంపిణీ చేసిన భూములను ఇప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమ్ముకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బలహీన వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని ఆరు గ్యారంటీలను ప్రకటించారనీ, దీంతో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని హామీనిచ్చారు. ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, టీపీసీసీ మైనార్టీసెల్ ప్రధానకార్యదర్శి అశ్వక్‌అలీ, నాయకులు రవీందర్, అక్తర్పాష, పెంటారెడ్డి, వెంకట్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యాదయ్య, నర్సింహులు, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, మాజీ సర్పంచులు చెన్నయ్య యాదగిరి, బుచ్చయ్య, సత్యనారాయణ, రవీందర్ నాయక్, రవి, పెంటయ్య ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లగడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పామేన జ్యోతి

నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని చేవెళ్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ సతీమణి పామేన జ్యోతి అన్నారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మోకిలా గ్రామంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో పదేండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్పా, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు.గత పదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ఒక్క పేదవాడికి కూడా ఇండ్లు కట్టించలేదనీ, వారు ప్రజలు ఓట్లు ఎలా ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఓటర్లు కూడా మార్పు కోరుతున్నారని అన్నారు. చేవెళ్లలో కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుమిత్రా మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అడివయ్య, సింగిల్ విండో చైర్మెన్ వేణుగోపాల్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఖాదర్బాషా, కాంగ్రెస్ అధ్యక్షులు సత్యం, నాయకులు అనిల్ కుమార్, పాపగారి పాపయ్య, జావీద్, ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేగా పగడాల యాదయ్య గెలిపించండి

- ప్రజలంతా ఎర్రజెండా ఉద్యమాన్ని మరువద్దు
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేయాలని సీపీఐ(ఎం) నాయకుల ప్రచారం



నవతెలంగాణ-యాచారం

మండల పరిధిలోని మంతన్ గౌరెల్లి, నల్లవెల్లి, సింగారం, మేడిపల్లి, కొత్తపల్లి, చింతపట్ల, తమ్మలోనిగూడ గ్రామాల్లో సీపీఐ(ఎం) నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ తిరుగుతూ సీపీఐ(ఎం) సాధించిన విజయాలపై ప్రజ లకు వివరించారు. ఎల్లప్పుడూ పేదలకు అండగా నిలబడే ఎర్రజెండా అభ్యర్థి పగడాల యాదయ్యను ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలను కోరారు. కార్పొరేటు శక్తులకు కొమ్ము కాసే పార్టీలను ఓడించాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పి. అంజయ్య, మండల కమిటీ సభ్యులు తావు నాయక్, చందునాయక్, ఆలంపల్లి జంగయ్య, జంగారెడ్డి, నరసింహ, సత్యం, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

'చేవెళ్లలో బీఆర్ఎస్ గెలువడం ఖాయం'



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్లలో బీఆర్ఎస్ మరోసారి గెలవడం ఖాయమని మైనారిటీ సెల్ మండలాధ్యక్షులు షేక్‌ఫరీద్, గ్రామాధ్య క్షులు గోపాలచారి అన్నారు. చేవెళ్లలో సోమవారం ముఖ్యమంత్రి సభకు వెళ్లుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని మోకిలా గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. వారిలో మాజీ చైర్మెన్ రాజు నాయక్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు లింగం ముదిరాజ్, ఖాజా, సాజత్, జానీ, సాదిక్, ఇబ్రహీం, జమాల్, రియాజ్, ఫయాజ్, తదితరులున్నారు.

చేవెళ్లలో ఒకే విడుతలో దళితబంధు

- 111 జీఓ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాం
- షాబాద్‌లో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేశాం
- వేల మందికి ఉపాధి అవకాశాలు వచ్చాయి
- కాలే యాదయ్య నాకే ఆర్డర్లు వేస్తాడు
- అభివృద్ధి కోసం పరితపిస్తాడు
- ఇలాంటి నాయకుడిని మళ్లీ గెలిపించాలి
- చేవెళ్ల ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



నవతెలంగాణ-చేవెళ్ల

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుందని, రాబోయే ప్రభుత్వంలో చేవెళ్ల నియోజకవర్గంలో ఒకే విడుతలో దళితబంధు అమలు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. 111జీఓ సమస్యను పూర్తిగా పరిష్కారిస్తామన్నారు. దానికి కమిటీ వేశామని త్వరలోనే పరిష్కారం అవుతుందని అన్నారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో సారా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజా ఆశీర్వాద సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధుసూదనా చారి జిల్లా పరిషత్ చైర్పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి కాలే యాదయ్యలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సీఎం మాట్లాడారు.. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే ఓటును వివేకంతో చేయాలని పిలుపునిచ్చారు. రాయేదో రత్నం యోదో చూసి ఓటు వేయాలని అన్నారు. మంచివాళ్ళకు ఓటు వేస్తే మంచి ప్రభుత్వం వస్తుందని అందుబాటులో ఎవరు ఉంటారో చూసి వేయాలని అన్నారు. రైతుబంధును కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పావన్నారు. గత కాంగ్రెస్ పాలనలో పరిస్థితులను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. చేవెళ్ల హైదరాబాద్‌కు పక్కనే ఉంటుంది ఇక్కడ ఇండస్ట్రీలు తెచ్చే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత షాబాద్‌ను అనేక కంపెనీలు వచ్చాయని రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు వచ్చాయని అన్నారు. ట్రిబుల్ వన్ జీరో కంప్లీట్ కావాలని మాస్టర్ ప్లాన్ తయారు అవుతుందని, పాలమూరు రంగారెడ్డి వాటర్ రాబోతుందని 'మీ వాటా మీకు వస్తుంది' అని తెలిపారు. కాంగ్రెస్ దొంగ కేసుల వల్ల ఆగిందని త్వరలో వస్తాయని అన్నారు.



చేవెళ్ల ఎమ్మెల్యే నాకు ఆర్డర్లు వేస్తారు : సీఎం

చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య నాకు విచిత్రమైన దోస్తు అని అన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే తనకు చాలా దగ్గర మనిషి అని సీఎం కేసీఆర్ అన్నారు. 'అందరికీ నేను ఆర్డర్లు వేస్తే.. కాలే యాదయ్య నాకు ఆర్డర్లు వేస్తారు.. కొట్లాడి ఈసీ, మూసీ నదుల మీద వంతెన నిర్మించేలా చేశారు. దళిత బంధు కూడా నియోజకవర్గంలో అందరికీ అడిగారు.. ఇస్తాం.. ఏ ఒక్కరికీ యాదయ్య నష్టం చేయలేదు' అని అన్నారు. ప్రజలకు ఏ సందేహం వద్దని, 100 శాతం మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలె యాదయ్య మాట్లాడుతూ... కాంగ్రెస్ హయంలో అన్నీ బాధలే ఉండేవి అన్నారు. కాంగ్రెస్, బీజేపీల మ్యానిఫెస్టోపై ధ్వజమెత్తారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. తమకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీపీ విజయ లక్ష్మిరమణారెడ్డి, చేవెళ్ల జడ్పీటీసీ సభ్యురాలు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శేరి శివారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మిట్ట రంగారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భీమయ్య, నరహరి రెడ్డి, కొత్త కాపు శ్రీలత ప్రభాకర్‌రెడ్డి, మల్లారెడ్డి, నడిమొళ్ల లావణ్యశంకర్, మోహన్ రెడ్డి, వెంకటేశం గుప్తా, ఎంపిటిసి సత్యనారాయణ చారి, మాజీ ఎంపీపీ బాల్ రాజు, మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్గని నరేందర్ గౌడ్, మైనార్టీ జిల్లా నాయకులు అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, కౌకుంట్ల గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగార్జున రెడ్డి, అల్లవాడ గ్రామ వార్డు సభ్యులు నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు కృష్ణ, వెంకటేష్, మాజీ డైరెక్టర్ ఘనీ, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రమణారెడ్డి, ఎదిరి రాములు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల రక్షణ కవచం ఎర్ర జెండానే ..

- పోరాటాల ముద్దు బిడ్డ పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలి
- ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధాన్యతతో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపించాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు



నవతెలంగాణ-మంచాల

ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధన్యతతో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి, పోరాటాల ముద్దు బిడ్డ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిలివేరు రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట కాలం నుంచి నేటి వరకూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దున్నే వాడికి భూమి కావాలని పోరాడి, వేల ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదేనని తెలిపారు. అంతేకాకుండా సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలుగా కొండిగారి రాములు, మస్కు నర్సింహలు ప్రాతినిత్యం వహించినప్పుడే ఈ నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. కావున అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చ జరగాలన్నా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలని ఓటర్లను అభ్యర్థించారు.

రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేది సీఎం కేసీఆరే..

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిందే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, చైర్మన్ సురేందర్ రెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

రాష్ట్ర ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి రావడానికి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెటింగ్ చైర్మెన్ సురసాని సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితమ్మ గెలవాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసమే విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నిరంతరం కృషి చేశారని తెలిపారు. రాష్ట్రంలో విద్యా విప్లవం మొదలై, విద్యాభివృద్ధి కొన సాగేందుకు డిగ్రీ, పీజీ కళాశాలలు ఏర్పాటు చేసి, చదువు పూర్తైన వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేశారన్నారు. ఐదేండ్లలో మహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలో నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దడం ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. కొత్తగా వైద్య కళాశాల మంజూరు చేయించుకున్నామన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, వెంకటేష్, ప్రశాంత్ చారి, మన్నె సురేందర్, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజల ఆదరణ

- మంచిరెడ్డి మరోసారి అసెంబ్లీలో అడుగు పెట్టడం ఖాయం..
- బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్‌గుప్తా



నవతెలంగాణ-మంచాల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మరోసారి అసెంబ్లీలో అడుగు పెట్టడం ఖాయమని బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్‌గుప్తా అన్నారు. సోమవారం మండల పరిధిలోని బోడకొండ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏండ్లుగా ఎమ్మె ల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్టు చెప్పారు. పదేండ్లుగా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ నేరుగా అందించడంలో కీలకపాత్ర పోషించినట్టు తెలిపారు. ఇ.పట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ మొదటి ప్రాధన్యతతో కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

'బీఆర్‌ఎస్‌తోనే ప్రతీ గ్రామం అభివృద్ధి'



నవతెలంగాణ-కోట్‌పల్లి

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి జరిగిందని ఎంపీటీసీ బందయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో వికారాబాద్ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపు కోసం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మైబల్లి, నాయకులు నర్సింలు, పురుషోత్తం, ఫెరోజ్, ఉసెన్, రాజు, రమేష్, శ్రీను, నాయకులు తదితరులున్నారు

అంతు చిక్కని ఓటరు నాడి...?

- పోటాపోటీ ప్రచారంతో దూసుకెళ్తున్న అభ్యర్థులు
- అన్ని పార్టీలతో కలిసి నడుస్తున్న ఓటర్లు
- గెలుపు తమదేనంటున్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీలు



నవతెలంగాణ-పరిగి

అసెంబ్లీ సెగ్మెంట్‌లో రాజకీయం రసవత్తరంగా మారింది. ప్రధాన పార్టీలైన బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఎత్తుకుపై ఎత్తు వేస్తూ గ్రామాల్లో ప్రచారం చేస్తూ దూసుకెళ్తున్నారు. ప్రస్తుతం వ్యూహాలకు పదును పెడుతూ ఓటర్లను ఆకట్టుకునే పనిలో పడ్డాయి. తాము గెలుస్తామంటే లేదు లేదు తామే గెలుస్తామని ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, జేపీపీ పోటాపోటీగా కదం తొక్కుతుండగా ఓటరు నాడి మాత్రం ఎవరికీ అంతు చిక్కడం లేదు. ఒక్కోసారి తమవెంట నడుస్తున్న జనాలను చూసి ఇక తమ విజయం ఖరారైపోయిందనే భావలోకి వెళ్తున్నారు. ఇదిలా ఉండగా యువ ఓటర్లు తమ వెంటనే ఉన్నారంటూ బీజేపీ చెబుతోంది. ఇదే సమయంలో బహుజన ఓటర్లను ఆకట్టుకునేందుకు నాయకులు సర్వశక్తులు వండుతున్నారు.

అన్ని పార్టీల ప్రచారాలకూ వెళ్తున్న ప్రజలు

గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు ఏ పార్టీ నాయకులు వచ్చినా ప్రజలు వారి వెంట కలిసి నడుస్తున్నారు. తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను వారికి చెబుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. వారి గ్రామానికి ఏ పార్టీ నాయకులు వచ్చినా భారీ ఎత్తులో ర్యాలీలో సమావేశంలో పాల్గొంటున్నారు. దీనితో బరిలో ఉన్న అభ్యర్థులు తమ సమావేశాలకు వచ్చిన ప్రజలు తమ వెంటే ఉన్నారని చంకలు గుద్దుకుంటున్నారు. గ్రామాలకు వచ్చిన అభ్యర్థులకు ఓటర్లు తమ ఓటు మీకే వేస్తామని చెప్తున్నారు. పరిగి పట్టణ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. తమ కాలనీలకు వచ్చిన అభ్యర్థులను కాలనీవాసులు ఆహ్వానిస్తున్నారు. కానీ ఏ పార్టీ గ్రామాలకు వచ్చిన ప్రజలు భారీ ఎత్తున హాజరు కావడంతో ప్రజలు ఎవరికి ఓటు వేస్తారని తెలియని అయోమయస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయం ఇంకా 4 రోజులు ఉండడంతో ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు సర్వశక్తులు వండుతున్నారు.

ఉపాధి పొందుతున్న ప్రజలు

గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఎవరు వచ్చినా ప్రజలు వారెంబడి తిరుగుతున్నారు. గ్రామాల్లో ప్రచారానికి వచ్చిన రాజకీయ పార్టీల అభ్యర్థుల వెంట తిరిగినందుకు గాను రోజుకు రూ.300 రూపాయలు నుండి 400 రూపాయల వరకు కూలీ ఇస్తుండడంతో ప్రజలు గ్రామానికి ఏ నాయకుడు వచ్చిన వారి కార్యక్రమంలో పాల్గొంటున్నారు. పరిగి పట్టణ కేంద్రంలో రోజుకు 400 నుండి 500 రూపాయల వరకు తమ వెంట ప్రచారానికి తిరిగిన ప్రజలకు ఇస్తున్నారు. అంతేకాకుండా రాష్ట్ర స్థాయి నాయకులు వచ్చినప్పుడు రోడ్ షోలకు, బహిరంగ సభలకు భారీ ఎత్తున ప్రజలను సమీకరిస్తున్నారు. అందుకు గాను సభలకు వచ్చిన ప్రజలకు రూ.400 నుండి 500 వరకు ఇస్తున్నారని సమాచారం. దీనితో ప్రజలు ఏ పార్టీ సమావేశమైనా భారీ ఎత్తున పాల్గొంటూ ఉపాధి పొందుతున్నారు. ప్రజలు తమ సమావేశాలకు రావడంతో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు 'మేమంటే మేము గెలుస్తున్నాం' అని ధీమా వ్యక్తం చేస్తున్నారు. కానీ ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారని విషయంపై ఒక కొలిక్కి రావడం లేదు. దీనితో పరిగి రాజకీయాలు రసవత్తరంగా మారాయి. రాజకీయ పార్టీ నాయకులు ఓటర్ల నాడి అంతుచిక్కక తలలు పట్టుకుంటున్నారు.

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

- నేటి నుంచి 144 సెక్షన్ అమలు
- తనిఖీల్లో రూ. కోటీ సీజ్
- తాండూర్ రూరల్ సీఐ రాంబాబు

నవతెలంగాణ-తాండూర్‌రూరల్

ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని తాండూర్ రూరల్ సీఐ రాంబాబు అన్నారు. తాండూర్ రూరల్ పరిధిలోని బషీరాబాద్, యాలాల, పెద్దముల్, తాండూరు మండలాల్లో మొత్తం 9 గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామన్నారు. తాండూరు మండలం జినుగుర్తి, చెంగోల్, కరణ్‌కోట, పెద్దేముల్ మండలం, హన్మాపూర్, తట్టేపల్లి, బషీరాబాద్, మైల్వార్, నవల్గా, యాలాల మండలం, జుంటు పల్లి, ఇంది రమ్మ కాలనీ, కోకట్, గ్రా మాలను సమ స్యత్మక గ్రామా లుగా గుర్తించి ప్రత్యేకంగా వచ్చామన్నారు తనిఖీల్లో భాగంగా బార్డర్ చెక్‌పోస్ట్‌ల వద్ద 1600 వందల లీటర్ల మద్యం, రూ.1.కోటి సీట్



చేశారని తెలిపారు. పోలీసు ఎక్సైజ్ సిబ్బంది కలిసి తనిఖీలు నిర్వహించి 80 మంది పైన కేసు నమోదు చేశారు. రూరల్ పరిధిలోని వివిధ గ్రామాల్లో కేసులు ఉన్న 480 మందిని ముందస్తుగా బైండోవర్ చేశారని తెలిపారు. వీరు ఎన్నికల కోడ్ ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 4 మండలాల్లో కలిపి 200 పోలింగ్ బూతులు, ఉన్నాయని పోలీస్ సిబ్బంది,



సాయుధ బలగాలు కలిపి 200 మందిని ఏర్పాటు చేశారు. ఓటర్లు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కోడు ఉల్లంఘున చేసి ఇష్టానుసారంగా మద్యం, డబ్బులు పంపిణీ చేసినట్లయితే వెంటనే సమా చారం అందివాలన్నారు.

'అన్ని వర్గాల అభివద్ధికీ 'పైలెట్ ' నిరంతర కృషి'



నవతెలంగాణ-తాండూరు

అన్ని వర్గాల అభివద్ధికీ తాండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి నిరంతరంగా కృషిచేస్తున్నారని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి అన్నారు. సోమవారం తాండూరు నియోజకవర్గం బీసీ సంఘం సభ్యులు యువ నాయకులు మహిళా సంఘం ఆధ్వర్యంలో కాళికాదేవి ఆలయం నుండి భద్రేశ్వరచౌక్ గాంధీ చౌక్ మర్రిచెట్టు ఇంద్ర చౌక్ మీదగా సర్దార్ పటేల్ చౌక్ వరకు వరకు దుకాణ యజమానులను స్ట్రీట్ వెండర్స్ కలుస్తూ రోహిత్ రెడ్డకే ఓటు వేయాలని ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తాండూరు పట్టణంతో పాటు గ్రామాల్లో ప్రజల స్పందన చూస్తుంటే 20 వేల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. తాండూర్ ప్రజలంతా రోహిత్ రెడ్డికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి సయ్యద్ సుకుర్ బీసీ జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్ మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి అనిత బషీరాబాద్ మండల అధ్యక్షులు నరేందర్ బీసీ యువ నాయకులు బసవరాజ్, రామ ముదిరాజ్, పండు గౌడ్, నరేష్, డివై ప్రసాద్, ధనరాజ్, వెంకట్, నిఖిల్, అఖిల్, ప్రవీణ్ గౌడ్, నవీన్, సురేందర్, శ్రీనివాస్, చాకలి రఘు, మెడికల్ విద్యార్థిని రుణాలు మురునల్, బీసీ యువ నాయకులు మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆరు పథకాలు అమలు చేస్తాం







- కేసీఆర్, నరేంద్ర మోడీ ఒక్కటే
- ఎన్నికల ప్రచారంలో గడ్డం ప్రసాద్ కుమార్

నవతెలంగాణ-మర్పల్లి

హనుమాన్ మందిర్, చర్చి, మజీద్ దేవుళ్ళ సాక్షిగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను తప్పనిసరిగా అమలు చేస్తాం అని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని పంచలింగాల్, పట్లూర్ గ్రామాల నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ఈ సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మాజీ ముఖ్యమంత్రి చెన్నారెడ్డి, మాజీ మంత్రి చంద్రశేఖర్ లు చేసిన అభివృద్ధి కంటే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయినా వెనుకంజ వేయకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో మళ్లీ మీ ముందుకు వచ్చాను ఎన్నికల బ్యాలెట్లో 3వ నంబరు చేయి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రజలు సీఎం కేసీఆర్ మాయ మాటలు నమ్మే స్థితిలో లేరని 10 ఏండ్లుగా అభివృద్ధి కొంటుపడిందని ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైనందునే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ప్రధానమంత్రి మోడీ, కేసీఆర్ ఒకటే వారు దేశాన్ని రాష్ట్రాన్ని మోసం చేయడం తప్ప అభివృద్ధి చేయరన్నారు. ప్రతి మహిళకు ఎలక్ట్రానిక్ స్కూటర్ గెలిచిన వెంటనే ఇస్తామన్నారు. చేతి గుర్తుకు ఓటు వేయాలన్నారు. బ్లాక్ 2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి, జిల్లా నాయకులు సుభాష్ యాదవ్, మండలాధ్యక్షుడు రవీందర్, రామేశ్వర్, దివాకర్, ఖలీముద్దీన్‌లు, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడారు. భారీ ఎత్తున జనం తరలి రావడంతో కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది





మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తక్కలి చంద్రశేఖర్ సోమవారం మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ కండు వా కప్పి పార్టీలోకి ఆయనను ప్రసాద్‌కుమార్ ఆహ్వానించారు మండలంలోని పంచలింగాల్ గ్రామంలో వికారాబాద్ నియోజకవర్గంలో ఒకే విడతలో దళితబంధు ప్రకటన చేసిన సీ ఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్‌ఎస్ యువనాయకుడు శంకర్ రెడ్డి, నాయకు లు రాందాస్ గౌడ్, అశోక్, మహేందర్, రవి, ప్రవీణ్, ప్రకాష్, నర్సింలు, తదితరులు క్షీరాభిషేకం చేశారు. **నవతెలంగాణ-మర్పల్లి**

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను గెలిపించాలి





- జడ్పీటీసీ నీరటి తన్విరాజు
- ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ. ప్రకాష్‌గౌడ్‌ను 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించాలని జడ్పీటీసీ నీరటి తన్వి రాజు ముదిరాజ్ అన్నారు. సోమవారం ఆమె శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గెలిస్తే చేపట్టబోయే అభివృద్ధి పనులను, సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కారు మూడోసారి గెలవబోతుందన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో హ్యాట్రిక్ సాధించి ప్రజల మన్ననలతో దూసుకు వెళ్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నాలుగోసారి ఘనవిజయం సాధించి మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎక్కడికి వెళ్ళినా కారు గుర్తుకే ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నీరటి శేఖర్ ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ భూర్కుంట సతీష్, నాయకులు సందనవెళ్లి శ్రీనివాస్, గుండాల విశ్వనాథం, నీరటి మహేష్, హీరేకార్ శివాజీ, టి.కుమార్‌గౌడ్, చెంగలి రాజు, నీరటి అశోక్, నీరటి కృష్ణ, మహేష్ యాదవ్, పర్వతం ప్రభు, బల్లెపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్వీకి మండలాధ్యక్షులు యాటకారి మధుసూదన్ రాజీనామా

- విద్య పట్ల ప్రభుత్వ

నిర్లక్ష్య వైఖరి వల్లేనని వెల్లడి



నవతెలంగాణ-శంషాబాద్

భారత రాష్ట్ర సమితి విద్యార్థి సంఘం (బీఆర్ఎస్వి) మండల అధ్యక్ష పదవికి, బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని ఆ సంఘం మండలాధ్యక్షులు యాటకారి మధుసూదన్ ముదిరాజ్ ప్రకటించారు. సోమవారం ఆయన శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్‌పల్లి గ్రామంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ..బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కే.చంద్రారెడ్డికి రాజీనామా లేఖ పంపుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్విలో శంషాబాద్ మండలశాఖ అధ్యక్షునిగా విధులు నిర్వహించానని తెలిపారు. నీళ్ల, నిధులు, నియామకాలు అనే ప్రధాన ఆశయంతో ఏర్పడిన తెలంగాణలో విద్యా వ్యవస్థ పూర్తిగా బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల కారణంగా నీరుగారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యావ్యవస్థ పట్ల అనుసరిస్తున్న తీరు వల్ల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని తెలిపారు. విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయలేదని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే పోటీ పరీక్షలు గ్రూప్-1, గ్రూప్-2 లీక్ పరీక్ష పేపర్లను లీక్ చేయడం వల్ల ఎంతో మంది చదువుకున్న నిరుద్యోగుల జీవితాలు నాశనం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాల భర్తీలో పోటీ పరీక్షలు నిర్వహించడంలో ప్రభుత్వ అసమర్థత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రం ఏర్పడితే విద్యా వ్యవస్థ గాడిలో పడిపోతుందని ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు వస్తాయని భావించిన నిరాశే ఎదురైందన్నారు. శంషాబాద్‌లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలను పట్టించుకోకపోవడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం విద్యను బాగు చేయదని అనుభవం ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నానని అన్నారు. అందుకే ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. ఇన్ని రోజులు సహకారం అందించి ముందుకు నడిపించిన వాళ్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ప్రజలకు అత్యంత శక్తివంతమైన ఓటు అనే ఆయుధాన్ని వచ్చారని తెలిపారు. 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో విజ్ఞతతో ఆలోచించి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కోరారు.

ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా





- రాజేంద్రనగర్ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్ల జయసింహ
- శంషాబాద్‌చారి నగర్‌లో జోరుగా ఇంటింటి ప్రచారం
- అడుగడుగునా ప్రజల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-శంషాబాద్

బీఎస్పీకి ఓటేసి గెలిపించండి రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతానని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్ల జయసింహ అన్నారు. సోమవారం ఆయన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చారినగర్‌లో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఏనుగు గుర్తుకు ఓటెయ్యాలని కోరుతూ తనను గెలిపిస్తే చేయబోయే అభివృద్ధి పనులను గురించి వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ ఎక్కడికి వెళ్లినా బీఎస్పీ పార్టీ గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ పోలీస్‌గా అనంతరం సోషల్ వెల్ఫేర్ అధికారిగా ఆయన అందించిన సేవలను ప్రజలు గుర్తుంచుకున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల భవిష్యత్ తరాల కోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చిన ప్రవీణ్ సార్ పట్ల ప్రజలు ఎనలేని అభిమానం చూపుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. అగ్రవర్ణ పార్టీలు ప్రజలకు డబ్బు ఆశ చూపి రాజకీయాలు చేస్తూ అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను నమ్మి మోసపోవద్దని కోరారు. ఓట్లకు డబ్బులు పంచుతూ ప్రజలను అంగట్లో సరుకుగా కొనుగోలు చేయడానికి సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రంలో భూకబ్జాల రాజ్యమేలుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా భూకబ్జాలు, దౌర్జన్యాలు పెరిగాయన్నారు. ఓటర్లను మభ్యపెట్టి మాయమాటలు చెప్పి డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలని అగ్రవర్ణ పార్టీలు చూస్తున్నాయని తెలిపారు. బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా చైతన్యం కావాలంటే బహుజన రాజ్యాధికారం దిశగా సాగిపోతున్న బీఎస్పీ గెలవాలన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్య వైద్యం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవమన్నారు. ధనవంతమైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పట్టించుకోకపోవడం వల్ల అధ్వాన్న స్థితికి చేరుకుందన్నారు. వందల కోట్ల విలువైన భూములను తెలంగాణ ప్రభుత్వం అప్పనంగా అమ్ముకుందని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి మాత్రం వెనుకడుగు వస్తుందన్నారు. పేదల బతుకులు మారాలంటే బీఎస్పీ గెలవాలన్నారు. ప్రజలు ఆలోచించి ఏనుగు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన గాంధీ

నవతెలంగాణ-మియపూర్



శేరిలింగంపల్లి బహిరంగ సభలో ఆదివారం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వ విప్ అరెకపూడి గాంధీ ఘాటుగా స్పందించారు. పార్టీ మారి, తెలుగుదేశం పార్టీకి ద్రోహం చేసారన్న రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను అయన తీవ్రంగా ఖండించారు. నాలుగు పార్టీలు మారిన రేవంత్ తనను విమర్శించడం హాస్యాస్పదమ న్నారు. సోమవారం గాంధీ మాట్లాడారు.. తను ఏ పరిస్థితుల్లో పార్టీ మారానో చంద్రబాబు నాయుడుకు, ప్రజలకూ తెలుసన్నారు. అసలు తెలంగాణలో తెలుగుదేశం పార్టీ సర్వనాశనం కావడానికి కారణం రేవంత్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. ఆయన తన మీద చేసింది కేవలం ఆరోపణలు మాత్రమే, కానీ రేవంత్ రెడ్డి భాగోతం దేశం అంతా కళ్ళారా టీవీలో చూసిందని తనను విమర్శించే నైతిక అర్హత కూడా రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. తన నిబద్ధతకు, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధానానికీ, చేసిన అభివృద్ధి కార్యక్రమాలకూ, మొన్నటివరకూ తన సహచరుడిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థే సాక్ష్యం అని గాంధీ గుర్తు చేశారు. తనపై కబ్జా ఆరోపణలు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. నిరూపించ లేకపోతే రేవంత్ రాజకీయ సన్యాసంకు సిద్ధమా అని సవాల్ విసిరారు. గోపన్‌పల్లిలోని సర్వే నెంబర్ 127లో రేవంత్ చేసిన కబ్జా బాగోతం ప్రజలందరికీ తెలుసని, కావాలంటే తను నిరూపిస్తానని ఘాటుగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి కబ్జా బాగోతం నిరూపించడానికి ఏ వేదిక అయినా తను సిద్ధమని, అవాకులు, చవాకులు, తప్పుడు ఆరోపణలు చేస్తే సహించే ప్రసక్తే లేదని గాంధీ హెచ్చరించారు.

'రాబోయే ఎన్నికల్లో మా మద్దతు గాంధీకే..'



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీని భారీ మెజారిటీతో గెలిపిం చి కేసీఆర్‌కు కానుకగా ఇస్తామని జాగృతి కాలనీ, రసన్ అపార్ట్మెంట్ వాసులు తెలిపారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని జాగృతికాలనీ, రసన్ అపార్ట్‌మెంట్ వాసులతో సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వ హించారు. ఈ సమావేశానికి గాంధీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మద్దతు గాంధీకి తెలిపారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ తమను మద్దతు తెలిపిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, అందరికీ అందుబాటులో ఉండి, అన్నివిధాలా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



- బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి
- సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు శ్రీనివాస్

నవతెలంగాణ-మర్పల్లి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం వికారాబాద్ ఎమ్మె ల్యే ఆనంద్ గెలుపునకు సర్పంచులు నాయకులు కృషి చేయాలని సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు పడమటి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బిల్కల్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్ ఉపసర్పంచ్ బేగరి కుమార్, ఎంపీటీసీ ఏసమ్మ నర్సింలు, మండల నాయకులు టేకులపల్లి ప్రమోద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింగ్ గౌడ్‌లతో కలిసి ఎమ్మెల్యే ఆనంద్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే వికారాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. సీఎం కేసీఆర్ ప్రతి ఇం టికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. ఎన్నికల బ్యాలెట్‌ను చూపి స్తూ 1వ బటన్ కారు గుర్తుకు ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





సీట్లు ఇవ్వరట సీఎంను చేస్తరట

- బీజేపీ బీసీ నినాదంపై విజయశాంతి ఫైర్
- మోడీ, కేసీఆర్‌వీ కుల రాజకీయాలు
- ఇద్దరూ తోడు దొంగలే
- ఇద్దరినీ ఓడించి కాంగ్రెస్‌ని గెలిపిద్దాం
- ఆరు గ్యారెంటీలపై బాండ్ పేపర్‌తో మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజలకు హామీ
- ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ రోడ్ షో

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

బీసీలకు సీట్లు ఇవ్వని బీజేపీ సీఎంను చేస్తామంటున్నారని, వారు మాటలకే పరిమితం అవుతారని కాంగ్రెస్ క్యాంపియిన్ కమిటీ చీఫ్ కోఆర్డినేటర్ విజయశాంతి విమర్శించారు. బీజేపీ చేస్తామన్న బీసీ సీఎం నినాదంపై మండిపడ్డారు. కేసీఆర్, మోడీ ఇద్దరూ కుల రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని కోరుతూ భారీ రోడ్ షో నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలోని మహంకాళి అమ్మ ఆలయం నుంచి షోలో పాల్గొన్న ఆమె అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేసీఆర్, మోడీ కలిసి కుల రాజకీయాలు చేస్తున్నారని మండి పడ్డారు. బీసీలకు జనాభా అనుగుణంగా సీట్లు ఇవరట కానీ బీసీలను ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలు అదోగతిపాలయ్యారని విమర్శించారు. పేదల బతుకులు మార్చేది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి తిరుతామని హామీ ఇచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబం, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు అందరూ భూ బకాసురులేనని విమర్శించారు. కేసిఆర్‌ను రెండుసార్లు గెలిపిస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని చెప్పారు. కేసీఆర్, మోడీది రహస్య ఒప్పందముందన్నారు. అందుకే కేసీఆర్ కూతురు కవిత లిక్కర్ స్కాంలో కేంద్రం అరెస్టు చేయకుండా వెనకడుగు వేసిందనీ విమర్శించారు. వీరిద్దరినీ ఓడించాలని పిలుపునిచ్చారు. అవినీతిలో కూరుకుపోయిన కేసీఆర్ కుటుంబ పాలన అంతం చేద్దామని, కాంగ్రెస్‌ను గెలిపిద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తాను గ్యారెంటీ అని బాండ్ పేపర్ పై మల్ రెడ్డి రంగారెడ్డి సంతకం చేశారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్ పర్సన్ స్రవంతి, మల్‌రెడ్డి రంగారెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, నాయకులు గౌస్‌పాష తదితరలున్నారు.

ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు



- కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- కల్వకుర్తిలో కసిగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్

ఇచ్చిన హామీలను కాంగ్రెస్ కచ్చితంగా అమలు చేస్తుందని కల్వకుర్తి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కసిరెడ్డి నారాయణరెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వేరు వేరుగా ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని చెప్పుకొచ్చారు. అందుకోసం ప్రతి ఒక్కరూ చేతి గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు వెళ్లిన వారిని స్థానిక మహిళలు మంగళ హారతులతో విజయ తిలకం దిద్దుతూ ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి నారాయణరెడ్డి, సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి ఆయన సతీమణి మాధవి రెడ్డి ప్రచారంలో రెట్టింపు ఉత్సాహంతో పాల్గొని మహిళలను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మతోన్మాద శక్తులను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మధుసూదన్ రెడ్డి

నవతెలంగాణ-ఆమనగల్

సీపీఐ(ఎం) పార్టీ ఆమనగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీని రాష్ట్రంలో ఓడించాలని కార్యకర్తలకు పిలుపిచ్చారు. 9 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, వందలసార్లు పెట్రోల్ డీజిల్ ధరలు పేంచి గ్యాస్ సిలిండర్ ధర 1200 వరకు పేంచి ఇప్పుడు తగ్గిస్తామని డ్రామాలు ఆడుతున్నారని అన్నారు. నల్లధనం నిర్మూలించి ప్రతి ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తామన్న మోడీ మాటలు ఎటుపోయాయని అన్నారు. బీసీ జన గణన చేయని 9 సంవత్సరాల మోడీ ప్రభుత్వం నేడు తెలంగాణ రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రి సరే ప్రస్తుతం కేంద్రంలో బీసీ ప్రధానమంత్రి ఉన్నారు కదా ఆయన తెలంగాణకు చేసింది ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రాష్ట్రంలో రహస్య ఒప్పందం చేసుకున్నాయని ఆపార్టీల మాయమాటలు నమ్మే స్థితిలో ఎవరు లేరని అన్నారు. ప్రజలు రాష్ట్రంలో మార్పును కోరుకుంటున్నారని అన్నారు. అందుకే బీజేపీ బీఆర్ఎస్ పార్టీని ఓడించే పార్టీకి నియోజకవర్గంలో ఓట్లేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఆమనగల్ ఏరియా కమిటీ కార్యదర్శి కానుగుల వెంకటయ్య, కల్వకుర్తి మాజీ డివిజన్ కార్యదర్శి బి. ఆంజనేయులు, సీపీఎం సీనియర్ నాయకులు ఎం. యాదయ్య, గొర్ల కాపరుల సంఘం జిల్లా కార్యదర్శి ఏ.మల్లేష్, ఉపాధ్యక్షులు జే. పెంటయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పళ్ల శివశంకర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డి. చెన్నయ్య, మాడ్గుల మండల సీపీఎం పార్టీ నాయకులు పి.నరసింహ, రమేష్, చిన్నికృష్ణుడు, రాములమ్మ గున్నమ్మ, అబ్రహం, కడ్తాల్ మండల నాయకులు నరసింహ పాల్గొన్నారు.





ఆడపిల్ల పెండ్లికి జడ్పీటీసీ ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆమనగల్

నిరుపేద కుటుంబానికి చెందిన ఆడపిల్ల పెండ్లికి జడ్పీటీసీ ఆర్థికసాయం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన బాలమణి కూతురు అనూష వివాహం నిశ్చయమైంది. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి నూతన వధువును ఆశీర్వదించి జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆడపడుచు కట్నంగా రూ.10 వేలు అందజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న కడ్తాల్ గ్రామానికి చెందిన నార్లకంటి మల్లేష్‌ను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా వైస్ ఎంపీపీ ఆనంద్ రూ.5 వేలు, సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహారెడ్డి రూ.5వేలు వైద్య ఖర్చుల నిమిత్తం మల్లేష్ కు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ జిల్లా కమిటీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ లాయఖ్ అలి తదితరులు పాల్గొన్నారు.

మైసిగండిలో శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆమనగల్



కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డికి మద్దతుగా టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూత తదితర పథకాలతో పాటు ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు రైతు రుణమాఫీ, ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌కు అండగా నిలిచి ఈ నెల 30 న జరుగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటేసి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. ప్రచారంలో భాగంగా ఈవీఎం నమూనాలను చూయించి ఓటు వేసే విధానంపై ప్రజలను చైతన్య పర్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవాహర్ లాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలి'

నవతెలంగాణ-కేశంపేట

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల పర్యవేక్షణ అధికారి చంద్రకాంత్ దాంగే, ఏఎస్ఐ అధికారులకు సూచించారు. సోమవారం కేశంపేట మండల కేంద్రంతో పాటు కొత్తపేట, తొమ్మిదిరేకుల, కొండారెడ్డిపల్లి, పాపిరెడ్డిగూడ, ఇప్పలపల్లి గ్రామాలలోనీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎన్నికల రోజున పోలింగ్ కేంద్రాలలో కావలసిన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల తేదీ కంటే ముందే ప్రతి ఇంటికి పోలింగ్ చిట్టిలను పంపిణీ చేయాలని ఎన్నికలలో ఎలాంటి అవంతరాలు రాకుండా సజావుగా ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ఆయన వెంట తహసీల్దార్ అంజలి సిబ్బంది ఉన్నారు.





పోరాడే ఎర్రజెండాను గెలిపిద్దాం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- ప్రజాసంఘాల సంయుక్త సమావేశం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

కార్మికుల పక్షాన పోరాటం చేస్తూ, కార్మికులకు మద్దతుగానిలుస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్టనంలో సీపీఐ(ఎం)ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు ఓట్లేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇబ్రహీంపట్నంలోని పాషా నరహరి స్మారక కేంద్రంలో ప్రజా సంఘాల వివిధ రంగాల కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ నిరంతరం గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, మధ్యాహ్నభోజనం కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. స్కీమ్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తుందన్నారు. అసంఘటితరంగ కార్మికుల స్థితిగతులను మార్చాలంటున్న ఎర్రజెండా మాత్రమేన్నారు. కాంట్రాక్ట్ వర్కర్లకు భద్రత కరువైందన్నారు. ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు రావడం లేదన్నారు. ప్రయివేటు రంగాల్లో రిజర్వేషన్లు అమలు కావడం లేదని చెప్పారు. ట్రాన్స్పోర్ట్ రంగాల్లోని కార్మికులు వెట్టి చేస్తున్నారన్నారు. వీరందరి కోసం సీపీఐ(ఎం) పోరాడుతుందనని చెప్పారు. ఆ పార్టీ అభ్యర్థి పగడాల యాదయ్యకు నియోజకవర్గంలోని అన్ని రంగాల కార్మికులందరూ ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు గ్యారపాండు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కవిత, జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య స్వప్న, జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, కార్మిక నాయకులు దేవదాసు, యాదయ్య, సరిత, అలివెలు, లక్ష్మి, సూజాత, అనసూయా, అలివేలు, జగన్, చెన్నయ్య, పాల్గొన్నారు.





ఎన్నికలను వ్యాపారంగా మార్చిన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలి

- సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే ఎంకే గఫూర్
- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఎన్నికలను వ్యాపారంగా మార్చిన బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎంకే గఫూర్ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్యను గెలిపించాలని కోరుతూ ఇబ్రహీంపట్నంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మూడు పార్టీలు ప్రజా ధనాన్ని కొల్లగొట్టే పార్టీలని విమర్శించారు. డబ్బున్న పార్టీలని, డబ్బులు తెచ్చి పంపకాలను మొదలు పెట్టారన్నారు. ఇన్నాళ్లు ప్రజల సంపదను దొసుకుని ఎన్నికల్లో నిలుస్తున్నారన్నారు. మళ్లీ ఐదేళ్లు కన్పించరని విమర్శించారు. అనునిత్యం ప్రజల కోసం, వారి సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్వహించేది కేవలం కమ్యూనిస్టులేనన్నారు. ప్రధాన మంత్రి ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో డీజిల్, పెట్రోల్ తగ్గినా భారత్‌లో మాత్రం తగ్గడం లేదని చెప్పారు. పెట్టుబడిదారులకేమో రాయితీలు ఇచ్చి, ప్రజలపై భారలు మోపుతున్న భారతీయ జనతా పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగాన్ని అమ్మేస్తున్నారన్నారు. రైలు, విమానలు, బొగ్గు గనులను ప్రయివేటు పరం చేశారన్నారు. మళ్లీ అధికారిని ఇస్తే భారత దేశాన్ని అమ్మేస్తారన్నారు. బుల్డోజర్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ సరిగ్గా ఉంటే దేశానికి ఈ గతి ఎందుకు పడుతుందని ప్రశ్నించారు.కాంగ్రెస్‌కు ఓట్లు వేసి వేసి ఢిల్లీలో అధికారం ఇస్తే నట్టేట ముంచిందన్నారు.6 గ్యారంటీల కాంగ్రెస్‌కే గ్యారంటీ లేదన్నారు. అందుకే ఈ మూడు పార్టీలను ఓడించాలన్నారు. ప్రజల కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండాను గెలిపించాలని కోరారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్యకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు జాన్వెస్లీ, రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, రాష్ట్ర నాయకులు రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్, ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి సీహెచ్ జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, వెంకటేష్, స్వప్న, శంకర్, జైహీరుద్దీన్, రామకష్టారెడ్డి ఉన్నారు.

జోరుగా సీపీఐ(ఎం) ప్రచారం

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న ప్రచారం చేశారు. నవతెలంగాణ-రంగారెడ్డిప్రతినిధి

















అఫీజ్ పూర్ భూముల పట్టాలు ఎందుకు ఆపిండ్రు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దండు మైలారంలోని అఫీజ్ పూర్ భూముల పట్టాలను ఎందుకు ఆపిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎందుకు నూతన పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. రైతుబంధు నిలిపివేశారని మండిపడ్డారు. ఆ భూములను అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కాజేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల ఆ పార్టీ రాజ్యసభ సభ్యుల కుటుంబం కాజేయాలని రిజిస్ట్రేషన్ చేసుకుంటే పార్టీ నాయకత్వంలో అడ్డుకున్నామని చెప్పారు. ఈ ప్రాంతంలో భూ పోరాటాలకు పెట్టింది పేరుగా నిలుస్తుందాని ఆ పోరాటాలను ముందుకు తీసుకుపోయేం దుకు పార్టీ నాయకత్వాన్ని మరోసారి బలపరచాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనునిత్యం ప్రజల వెంటనిలుస్తున్న పార్టీని ఆదరించాలన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చిన యాదయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

సీపీఐ(ఎం) గెలుపుతోనే సమగ్ర అభివృద్ధి

- జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) గెలుపుతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్ అన్నారు. కేవలం ఎన్నికల ముందే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు వచ్చి ప్రజల ఓట్లను కొనుగోలు చేయాలని తలుస్తున్నారని చెప్పారు. ఆయా పార్టీల అభ్యర్థులకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంతంలోని భూములపైనే ఆయా పార్టీల అభ్యర్థులు కన్నేశారని చెప్పారు. నిరుద్యోగం సమస్య పోలేదన్నారు. ఇండ్ల స్థలాలు, ఇండ్లు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వివిధ రకాల కార్పొరేషన్ రుణాలను అందజేయడం లేదన్నారు. వేలాది ఎకరాల ప్రభుత్వ, పట్టా భూములను బడా భూస్వాములకు, పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నారని ఆందోళన వెలుగుచ్చారు. కానీ ఆయా పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించడం లేదన్నారు. స్థానికులకే ఉద్యోగాలు కల్పించలేని పరిశ్రమలు అవసరం లేదన్నారు. అందుకోసం ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి ఈ ప్రాంతంలో నిరుద్యోగాన్ని రూపుమాపాలని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలి



ప్రచారంలో రామేశ్వరం నర్సింహా, ముక్తార్ పాషా

- అభివృద్ధి చేసే బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- గండిపేట్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా

నవతెలంగాణ-గండిపేట్

కష్టాలను తీసుకొచ్చే కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని కన్నీటిని తుడిచే ప్రకాశ్‌గౌడ్‌కు ఓటు వేయాలని గండిపేట్ బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రామేశ్వరం నర్సింహా అన్నారు. సోమవారం గండిపేట్ మండలంలోని నార్సింగి, బండ్లగూడ, మణికొండ మున్సిపాలిటీల్లో వార్డులు, బూత్ స్థాయిల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారం ఒక్కరోజు మాత్రమే ఉండడంతో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఖానాపూర్ గ్రామంలో కార్యకర్తలతో కలిసి నర్సింహా, మంచిరేవుల గ్రామంలో నార్సింగి సహకార సంఘం వైస్ ఛైర్మెన్ కమలపల్లి విష్ణువర్థర్‌రెడ్డి, వట్టినాగులపల్లి అపార్టుమెంట్‌ల్లో ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి, 2వ వార్డుల్లో కార్యకర్తలతో కలిసి బ్యాగరి విష్ణువర్థన్, కోకాపేట్ ఐదవ వార్డుల్లో కౌన్సిలర్ గంగిడి శివారెడ్డి, నాయకులు, నార్సింగి సినీయర్ నాయకులు ఎస్‌కె ముక్తార్ పాషా, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో కలిసి కౌన్సిలర్ కె. ఉషారాణి, గండిపేట్ మండల మహిళ అధ్యక్షురాలు పత్తి శోభరాణి, ఉపాధ్యాక్షులు పత్తి రాజు నాయకులతో కలిసి 9వ వార్డుల్లో ఇంటింటి ప్రచారం, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్యకర్తలతో కలిసి మేయర్ మహేందర్ గౌడ్ ప్రచారం, మణికొండలో మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, మైనార్టీ మండలాధ్యక్షులు ఎండీ బషీర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రకాశ్‌గౌడ్‌కు మరో ఛాన్స్ ఇవ్వాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాంలు, శ్రీకాంత్, ఎం నాగరాజు, అనిల్ కుమార్, రామేశ్వరం విశ్వనాథ్, పొన్న రమేష్, విష్ణువర్థన్‌రెడ్డి, మహేష్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రవీన్‌ముదిరాజు, క్రాంతి కుమార్, రాజుకుమార్, వార్డు అధ్యక్షులు పర్వేద రాజు, నాగరాజు, వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు బక్కని సాయి కుమార్, రాజు,. రాఘులు, బెంజ్‌మెన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేర్చుకుంటున్న మాజీ ఎంపీపీ తలారి మల్లేష్, రామకృష్ణారెడ్డి



కోకాపేట్ ప్రచారంలో కౌన్సిలర్ శివారెడ్డి



నార్సింగిలో మహిళా మండలాధ్యక్షురాలు పత్తి శోభరాణి, పాల్గొన్న రాజు, నాగరాజు



వట్టినాగులపల్లిలో ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



2వ వార్డులో ఉపాధ్యక్షులు బ్యాగరి విష్ణువర్థన్ పాల్గొన్న నాయకులు



నార్సింగిలో ఎమ్మెల్యేతో కలిసి కౌన్సిలర్ ఉషారాణి ప్రచారం



ఎండీ బషీర్ బాయ్ ప్రచారం



బండ్లగూడలో మేయర్ మహేందర్ గౌడ్ పాల్గొన్న నాయకులు



మంచిరేవులలో ప్రచారం చేస్తున్న సహకార సంఘం వైస్ ఛైర్మెన్ విష్ణువర్థన్‌రెడ్డి

ఉపాధ్యాయులందరికి ఓటును వినియోగించే అవకాశం కల్పించాలి

- టీపీఎస్‌హెచ్‌ఎంఏ రాష్ట్ర కార్యదర్శి గాలయ్యఇలిటం



నవతెలంగాణ-గండిపేట్

రాష్ట్రంల్లో ఉన్న ఉపాధ్యాయులందరికి ఓటు హక్కును వినియోగించే అవకాశాన్ని కల్పించాలని టీపీఎస్‌హెచ్‌ఎంఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ గాలయ్యఇలిటం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గండిపేట్ మండలంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎన్నికల శిక్షణతో పాటు విధుల్లో ఉన్న ఉపాధ్యాయులకు ఓటు వేసే అవకాశం లేకుండ చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఈ నెల 30న నిర్వహించిన పోలింగ్ విధులకు హజరైన ఉపాధ్యాయలను ఆయా జిల్లాలల్లో ఓటును వినియోగించే అవకాశాన్ని కల్పించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య 3 లక్షల పైగా ఉందని తెలిపారు. వారిలో లక్ష మంది ఉపాధ్యాయులకు మాత్రమే ఓటు అవకాశాన్ని కల్పించిన ఎన్నికల అధికారులు మిగతా వారికి సైతం ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. 28, 29 తేదీల్లో పోలింగ్ కేంద్రాలకు పంపించే సమాన్లతో పాటు మొదటి శిక్షణలో ఫామ్-12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఈ రోజు వరకు పోస్టల్ బ్యాలెట్ అందలేదన్నారు. పోలింగ్‌కు ఇంక ఒక్కరోజే సమయం ఉండడంతో పోలింగ్ మెటీరియల్ అందజేసిన కేంద్రాలలో అన్ని నియోజక వర్గాల వారిగా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే అవకాశాన్ని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేయని వారికి అర్హల్ కాఫీ ఎలక్షన్ ఓటర్ కార్డు ఆధారంగా ఓటు వేసేందుకు అవకాశాన్ని కల్పించేందుకు ఎన్నికల అధికారులు కృషి చేయాలని కోరారు.

కార్పొరేటర్ చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకలు

- పాల్గొన్న నాయకులు అభిమానులు



నవతెలంగాణ-గండిపేట్

బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం కార్పొరేషన్‌లోని మొదటి వార్డు బీఎంఆర్ క్రికెట్ గ్రౌండ్‌ల్లో ఈ వేడకలను కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, అభిమానులు, స్నేహితులు, బంధుమిత్రులు వారికి కేక్ కట్ శాలువాలు, గజమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి పెండ్లి రోజు వేడుకలు

నవతెలంగాణ-గండిపేట్

నార్సింగి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రేఖాయాదగిరి పెండ్లి రోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కుటుంబసభ్యుల మధ్య 24వ పెండ్లి రోజు వేడుకలను నిర్వంచుకున్నారు. పెండ్లి రోజును పురష్కరించుకున్ని దంపతులను అభిమానులు ఘనంగా సన్మానిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, అత్మీయులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి



- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూర్ రూరల్

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండలం గౌతాపూర్, చెంగోల్, చింతామణి పట్నం, పర్వతాపూర్, సంకిరెడ్డిపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. 48 ఏండ్లలో కాంగ్రెస్ అభివృద్ధి జరగలేదని 3 ఏండ్లలో తాండూరు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశామన్నారు. మరోమారు కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే తాండూరును మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జడీటీసీ మంజుల వెంకటేశం, సర్పంచులు. గౌతపూర్ సర్పంచ్ రాజప్ప గౌడ్, అమృత్ రెడ్డి, మల్లీశ్వరి గౌడ్, విమలమ్మ, లాల్ రెడ్డి, తాండూర్ నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతల, రైతుబంధు మండల కోఆర్డినేటర్ రామలింగారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉమాశంకర్, బీసీ సెల్ మండలాధ్యక్షులు, చంద్రశేఖర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాకేష్‌గౌడ్, చెంగేస్పూర్ హనుమాన్ దేవాలయ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం



- సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్ యాదవ్

నవతెలంగాణ-కోట్ పల్లి

బీఆర్ఎస్ ప్రభత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్య మని కోట్‌పల్లి సర్పంచుల సంఘం అధ్యక్షుడు బార్వాద్ సర్పంచ్ వెంకటేశ్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బార్వాద్‌లో గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్‌ను భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. పిఏసిఎస్ చైర్మన్ రాంచంద్ర రెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, గౌరీ శంకర్, అశ్విన్ రెడ్డి, నాగిరెడ్డి, మైనోద్దీన్, ఏసు పురుషోత్తం, నర్సింలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

మెతుకు ఆనంద్ గెలవడం ఖాయం

- రాజాపూర్ యువ నాయకులు శ్రీశైలం



నవతెలంగాణ-ధారూరు

వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ కు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారంలో పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను, సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలు పుష్కలంగా అందుతున్నాయన్నారు. డాక్టర్ ఆనంద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

చివరి అంకానికి ప్రచారం







- ఇంటింటికి వెళ్తూ ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు
- అగ్ర నేతలతో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు
- ప్రచార హోరుతో వేడెక్కిన పరిగి రాజకీయాలు

నవతెలంగాణ-పరిగి

ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. పరిగి నియోజకవర్గంలోని పరిగి, దోమ, కుల్కచర్ల, గండేడ్, మొహమ్మదాబాద్, చౌడాపూర్, పూడూర్ మండలాల్లో ఆయా పార్టీల అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచే జనంలోకి వెళుతున్నారు. అర్ధరాత్రి వరకు ఊళ్లల్లో తిరుగుతూ ప్రజల్ని కలుస్తూ తమను గెలిపించాలని కోరుతున్నారు. కుల సంఘాలను మచ్చిక చేసుకుంటూ వారి ఓట్లను పొందడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. మహిళా సంఘాలను తమ తమవైపు తిప్పుకునేందుకు తంటాలు పడుతున్నారు. ఇప్పటికే యువతకు గాలం వేసిన ఆయా పార్టీల అభ్యర్థులు. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ ఎత్తుకుపై ఎత్తులు వేస్తూ గెలుపు కోసం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు.

హోరాహోర్ ప్రచారం

పరిగి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. ఇక్కడ ప్రధాన పార్టీల అభ్యర్థులంతా ఊరూరా తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మారుతి కిరణ్ బూనేటి, స్వతంత్ర అభ్యర్థి నాగేశ్వర్ అన్ని గ్రామాలు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. తమకే ఓటు వేసి గెలిపించాలని వారి మేనిఫెస్టోలను చెబుతూ ప్రజల్లోకి వెళ్తున్నారు.

జెట్ స్పీడులో కారు...

పరిగి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్ని గ్రామాలు తిరుగుతూ ప్రచారం వేగవంతం చేశారు. సంక్షేమ పథకాలు, గ్రామాల్లో చేసిన అభివృద్ధిని చెబుతూ ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. మరొకసారి అవకాశం ఇస్తే పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చెబుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా 2023 మేనిఫెస్టో అంశాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ తమకు ఓటేయాలని కోరుతున్నారు.

హస్తం జోరు....

కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి అందరికంటే ముందు ప్రచారాన్ని ప్రారంభించి ప్రజల్లో దూసుకెళుతున్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని చెప్పుకుంటూ మరోసారి ఆదరించి ఆశీర్వదించాలని కోరుతున్నారు. ఈసారి పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ప్రచారంతో హోరెత్తిస్తున్నారు.

లేట్ అయినా లేటెస్ట్‌గా....

పరిగి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఎంపిక ఆలస్యం కావడంతో ప్రచారం ఆలస్యంగా ప్రారంభమైంది. నామినేషన్ అనంతరం బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ భూనెటి తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళ్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి బీజేపీ తన దూకుడు పెంచింది. నిత్యం బీజేపీ అధినాయకత్వంతో సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయం, విద్యా వైద్యం, ఉపాధి శిక్షణా కేంద్రాల ఏర్పాటు వంటి అంశాలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రచారం నిర్వహిస్తున్నారు.

అగ్రనేతలతో ప్రచారం

పరిగి నియోజకవర్గంలో ప్రధాన రాజకీయ పార్టీ అభ్యర్థులు రాష్ట్రస్థాయి ముఖ్య నాయకులతో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పరిగి పట్టణ కేంద్రంలో సీఎం కేసీఆర్‌తో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి, రేవంత్ రెడ్డితో రోడ్‌షో నిర్వహించారు. బీజేపీ అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటి అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ రోడ్‌షో నిర్వహించారు. ఇలా ప్రధాన పార్టీ అభ్యర్థులు తమ అధినాయకత్వంతో హోరాహోరీ ప్రచారం నిర్వహిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారు. తమ అధినాయకత్వం ప్రచారం తమ కలిసొస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రచారం ఎవరికి ఎంత కలిసొస్తుందో వేచి చూడాలి.

కాంగ్రెస్‌కు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి



- వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదినీ దేవి



నవతెలంగాణ-తాండూరు

తెలంగాణ రైతాంగంపై కక్ష కట్టిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని వికారాబాద్ జడ్పీటీసీ ప్రమోదినీ దేవి అన్నారు. కాంగ్రెస్ రైతులపై కక్ష సాధింపు చర్యలను కాంగ్రెస్ అవలం బిస్తుందని దానిని ఓటు ద్వారా తిప్పి కొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. సోమవారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బుద్ధారం, బషీర్ మియా తండా, మున్సిపల్ వార్డు నెంబర్ 10లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. తాండూరు అభివృద్ధికి నియోజక వర్గ ప్రజలు బ్రాహ్మరథం పట్టబోతున్నారన్నారు. తాండూరు నియోజకవర్గంలో ప్రజలు గత నాయకుల పరిపాలనను చూసి భరించలేక మీ బిడ్డ రోహిత్ రెడ్డికి పట్టం కట్టారన్నారు. మరోసారి రోహిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించి ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించాలన్నారు. తాండూరు గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ఆనంద్‌ను గెలిపించాలని ఇంటింటికీ ప్రచారం'



నవతెలంగాణ-బంట్వారం

మండల కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం చెరువు మల్లేశం ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ యువనాయకులు మంధ మీధి శివకుమార్, శ్రీకాంత్ మూడవ బూత్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ..బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ గెలుపే లక్ష్యంగా ఇంటిం టికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. బీఆర్ ఎస్ వైపే ప్రజలు మొగ్గు చూపిస్తున్నారని ఆయన తెలిపారు.

రోహిత్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం





- ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం, తాండూరు మున్సిపల్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. వార్డులోని ప్రతి ఇంటికి తిరుగుతూ.... రోహిత్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని కోరారు. తాండూరు నియోజకవర్గం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను తెచ్చిన ఘనత రోహిత్ రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కౌంటింగ్ ముఖ్య కూడళ్లల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-పరిగి

కౌంటింగ్ ముఖ్య కూడళ్లల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి సోమవారం ఎన్నికల పరిశీలకులు పి.ఆకాష్, ఠాకూర్ తాప, జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి పరిగి మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లోని కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు, సదుపాయాలు, పార్కింగ్, మీడియా కేంద్రం ఏర్పాటు తదితర అంశాలపై ఎన్నికల పరిశీలకులకు కలెక్టర్ వివరించారు. కౌంటింగ్ కేంద్రాల్లో టెలిఫోన్, ఫ్యాక్స్ సదుపాయలను త్వరిత గతిన ఏర్పాట్లను పూర్తి చేయాలని బిఎస్ఎన్ఎల్ అధికారులకు సూచించారు.నీటి సరఫరా సమృద్ధిగా ఉండేలా టాయిలెట్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పరిగిలోని మినీ స్టేడియంలో డిస్ట్రిబ్యూషన్, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. 29 ఉదయం నుండి ఎన్నికల సామాగ్రి పంపిణీ నేపథ్యంలో మంచినీరు, పార్కింగ్ ఏర్పాట్లను చేపట్టాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య



నవతెలంగాణ-పరిగి

బీఆర్ఎస్, బీజేపీలను ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య అన్నారు. సోమవారం పరిగి పట్టణ కేంద్రంలోని సుదీక్ష పాఠశాలలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా నాయకులు వెంకట్‌రాములు నాయక్ అధ్యక్షతన కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం)జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య మాట్లాడుతూ సీపీఐ(ఎం)నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు కుమ్మక్కై రాష్ట్రాన్ని దోచుకు తింటున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, నరసమ్మ, మంగమ్మ,హబీబ్,సత్తయ్య, మైపాల్ రెడ్డి, రఘురాం, శేఖర్, శేఖర్ రెడ్డి, అనిల్, శివ, విజయ్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ను మద్దతు కోరిన రామ్మోహన్ రెడ్డి

ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ నన్ను ఆదరించి గెలిపిస్తే పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాల సమస్యలు,కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎల్లప్పుడూ సీపీఐ(ఎం)చేసే పోరాటాలకు, ఉద్యమాలకు అండగా ఉంటానని తెలిపారు.

ప్రియాంకగాంధీ బహిరంగ సభకు స్పందన కరువు

- మంత్రి పట్నం మహేందర్ రెడ్డి
- ఓటమి భయంతో కాంగ్రెస్ నాయకులు దాడులు
- మరో మారు ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం



నవతెలంగాణ-కొడంగల్

ప్రియాంక గాంధీ బహిరంగ సభకు ప్రజల స్పందన కరువైందని మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. కొడంగల్‌లోని మంజునాథ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరాటే రాజుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రియాంక గాంధీ బహిరంగ సభకు కొడంగల్ నియోజకవర్గం నుండి కాకుండా నారాయణపేట, తాండూర్, పరిగి, కర్ణాటక నుండి ప్రజలను తీసుకువచ్చారన్నారు. సీఎం కేసీఆర్‌పై ప్రజలకు నమ్మకం ఉందని, ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఓటమి భయంతోనే దాడులకు పూనుకోవడం సరికాదన్నారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ కాబోతున్నారని, మరోమారు ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి గెలుస్తారన్నారు. రేవంత్ రెడ్డి కుట్రలు, కుయుక్తులకు రెడ్డికి ఓటు ద్వారా బుద్ధి చెప్తారన్నారు. నేడు మద్దూర్ మండలంలో కేంద్రానికి మంత్రి హరీష్ రావు ఎన్నికల ప్రచారంలో రోడ్ షోలో పాల్గొంటారని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, మాజీ సర్పంచ్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత



నవతెలంగాణ-కొడంగల్

దౌల్తాబాద్ మండలం చంద్రకల్ చెక్ పోస్ట్‌లో వాహనాల తనిఖీలు భాగంగా గోవా నుండి 3.93 లీటర్ల మద్యాన్ని కారులో తరలిస్తుండగా పట్టుబడినట్లు ఎక్సైజ్ సీఐ సైదులు తెలిపారు, కొడంగల్ ఎక్సైజ్ కార్యాలయంలో మద్యం తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి కారును సీజ్ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రావులపల్లి చెక్‌పోస్ట్ సిఐఆర్ వెంకటేశ్వర్లు, ఎస్సై గోపాల్, ఏఎస్ఐ రాజు ఉన్నారు.



మండలంలోని తుమ్మలపల్లిలో ఆయా పార్టీల కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. **నవతెలంగాణ-మర్పల్లి**

'కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దాం'



నవతెలంగాణ -తాండూర్ రూరల్

కారు గుర్తుకు ఓటేద్దాం అభివృద్ధిని సాధిద్దామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీశైల్ రెడ్డి అన్నారు. సోమవారం మండలం ఎల్మ కన్నా, సిరిగిరిపేట, వీరరెడ్డిపల్లి, అల్లాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి గెలిపించాలన్నారు. సర్పంచులు రావుల రాధిక, అమ్రేష్, అనుష శ్రీనివాస్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నరేందర్ రెడ్డి, గౌతాపూర్, సర్పంచ్ రాజప్ప గౌడ్, వీరేందర్ రెడ్డి వసంత్ కుమార్, జెడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్ అలియాస్ పరశురాం, రామ్ లింగారెడ్డి, ఉపసర్పంచ్. చెన్నప్ప బీరప్ప. రాజు పాల్గొన్నారు.

పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం





నవతెలంగాణ-ఆమనగల్

ఆమనగల్ పట్టణంలోని కళ్యాణి గార్డెన్ లో సోమవారం పద్మశాలీయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. పద్మశాలీయుల సమస్యల పరిష్కారంతో పాటు చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక భక్త మార్కండేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులు చీమర్ల అర్జున్ రెడ్డి, పద్మశాలీ సంఘం నాయకులు గుర్రం కేశవులు, అప్పం శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, అవ్వారి శివలింగం, సత్యం, ఎంగలి ప్రసాద్, మసున గిరి, అప్పి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కడ్తాల మండలంలోని రావిచేడ్ గ్రామానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సిద్ధు, శ్రీను, రాము, రాజేష్, శివ, సాయి, శ్రీకాంత్ తదితరులకు సుంకిరెడ్డి పార్టీ కండువాలతో స్వాగతం పలికారు.

'వికారాబాద్‌లో వచ్చేది కాంగ్రెస్ '



నవతెలంగాణ-ధారూరు

మండల పరిధిలోని పీసీఎం తాండ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సంతోష్ గ్రామపంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తూ బ్యాలెట్ పై ఉన్న మూడో నెంబర్ కు కాంగ్రెస్‌కి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు ఎంపీటీసీ పుల్యానాయక్, మాజీ సర్పంచ్ అనంతయ్య, యువ నాయకులు వెంకట్, అనిల్, రాజు, గోపాల్,

బీఆర్ఎస్ ఇంటింటికీ ప్రచారం



నవతెలంగాణ- ధారూర్

మండల పరిధిలోని మైలారం గ్రామంలో మిషన్ లో మొదటి స్థానంలో ఉన్నదని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి మెతుకు ఆనంద్‌ను గెలుపించాలని కోరారు. సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యకర్తలు, ప్రచారం చేశారు.

'బీఆర్ఎస్‌ను గెలిపించాలి '



నవతెలంగాణ-కొడంగల్

అభివృద్ధికి కట్టుబడిన బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని మరోమారు గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు చిన్న నందిగామ సాయిలు అన్నారు. మండలం చిన్న నందిగామ గ్రామంలో బీఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్సే'



నవతెలంగాణ-ధారూరు

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్సే గిరిజన కాంగ్రెస్ నాయకులు కేరాఘవన్ నాయక్, కౌన్సిలర్ చందర్ నాయక్, రాథోడ్ దేవేందర్ నాయక్ అన్నారు. మండలం గట్టె పల్లి తండాలో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలకు కాంగ్రెస్ 6 గ్యారంటీలను వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్‌కి చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాంపూర్ తాండ సర్పంచ్ పాండు నాయక్, ఠాకూర్ నాయక్, గట్టె పల్లి ఉపసర్పంచ్ కిషన్ నాయక్, భాస్కర్ నాయక్ మరియు తాండ మహిళలు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు'



నవతెలంగాణ-కోట్‌పల్లి

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి పలువురు చేరినట్టు టీపీసీసీ మైనార్టీ ప్రధాన కార్యదర్శి వాహిద్ మీయ తెలిపారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాంపూర్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. వికారాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసా ద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మైపాల్ రెడ్డి, మహేష్, జాంగిర్, నర్సింలు తదితరులు చేరారు.

'గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపించాలి'



నవతెలంగాణ-ధారూరు

గడ్డం ప్రసాద్ కుమార్‌ను గెలిపించాలని మాజీ జడ్పీటీసీ రాములు అన్నారు. మండల మండల కేంద్రం మండల పరిధిలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరిం చాలన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి ప్రసాద్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్‌ని అధికారం లోకి తీసుకురావాలని కోరారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పంతంగి రాజగోపాల్‌గౌడ్



నవతెలంగాణ-శంషాబాద్

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా మండల మాజీ వైస్ ఎంపీపీ పంతంగి రాజ్ భూపాల్‌గౌడ్ నియమితుల య్యారు. 26వ తేదీన ఆయనను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి నియమించారు. నియామక పత్రాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ్ చందర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. రాజ్ భూపాల్‌గౌడ్ గతంలో మండల పరిధిలోని పాలమాకుల సర్పంచ్‌గా మండల వైస్ ఎంపీపీగా విధులు నిర్వహించారు. గతంలో బీజేపీ పార్టీ తరపున రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఆయన భార్య పంతంగి సుష్మా పాలమాకుల గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమించిన సందర్భంగా ఆయన మండల పరిధిలోని ఊట్‌పల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో అమౌంట్ సదరన్ హెూమ్స్‌లో గల తన నివాసంలో సోమ వారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా చోటు కల్పించినందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డికి. ప్రధాన కార్యదర్శి ప్రేమ్ చందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊట్‌పల్లి మాజీ సర్పంచ్ కొండ చంద్రశేఖర్‌గౌడ్, గుర్రంపల్లి లక్ష్మయ్య, కొత్త శ్రీధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెపుతాం

- బంజారా సేవా సమితి సభ్యుల హెచ్చరిక

నవతెలంగాణ-శేరిలింగంపల్లి



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బంజారాలను కించపరిచేలా వ్యవహరిస్తున్న కాంగ్రెస్‌కి తగిన గుణపాఠం చెపుతామని అలిండియా బంజారా సేవా సమితి సభ్యులు హెచ్చరించారు. లంచాడాలపై జరుగుతున్న కుట్రలను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల లంబాడ ప్రజలు నివస్తున్నారని, ఇటీవల జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే సీట్లు పెంచాలని రేవంత్ రెడ్డికి వినితి పత్రం ఇవ్వగా ఆయన స్పందిస్తూ 'మీకు ఎమ్మెల్యే సీట్లు ఎందుకని, ఒక వెయ్యి రూపాయలు ఇస్తే గుడుంబా తాగి ఆడుకుంటూ మా వెంట తిరుగుతూ జెండాలు మోస్తారు' అని వ్యాఖ్యానించాడని తెలిపారు. అంతేకాకుండా మరొక బహిరంగ సభలో తమ కులదైవమైన శ్రీ సంత్ సేవా లాల్ మహరాజ్ చిత్రపటాన్ని అందిస్తుంటే వారిని నెట్టివేసినట్టు తెలిపారు. తమను అవమానించిన రేవంత్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అలిండియా బంజారా సేవాసమితి జాయింట్ సెక్రెటరీ అల్వార్ స్వామినాయక్, సభ్యులు సీతారాంనాయక్, మురళి నాయక్, రాష్ట్ర కో ఆర్డినేటర్ గోపినాయక్, లక్‌పతినాయక్, నరేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారు

- కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్



తెలంగాణలో కుటుంబ పాలనను పారద్రోవాల్సిన అవసరం ఆసన్నమైం దని, బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో సాధించిన అభివృద్ధి శూన్యమని, ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ సాయికుటీర్, సూర్యవంశ కాలనీ, మైత్రి కుటీర్, సాయి నగర్, బ్యాంక్ కాలనీ, సదాశివ కాలనీ, సిరిపురం కాలనీ , పెద్ద అంబర్ పేట ఓల్డ్ విలేజి, కుంట్లూర్, ప్రజయ్ గుల్మోహర్ తదితర కాలనీలలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయి గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్స్ పసుల రాజేందర్ , జోర్క గీత శ్రీరాములు, కో- ఆప్షన్ సభ్యులు పొడిశెట్టి సబితా శ్రీనివాస్‌గౌడ్, ఖలీమ్, నాయకులు సిద్ధంకి కృష్ణారెడ్డి, చామ కృష్ణారెడ్డి, ఓరుగంటి కొండల్, యువ జన సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లిలో కమలం వికసించేనా?

- ఒంటెద్దు పోకడలతో తీవ్ర నష్టం
- కీలక సమయంలో జారుకున్న సీనియర్లు
- పార్టీ శ్రేణులను పట్టించుకోని అభ్యర్థి
- ప్రచారం కూడా అంతంతే..
- గెలుస్తామనే దీమానే.. నష్టం చేస్తుందంటున్న పార్టీ క్యాడర్
- తలకిందులైన సమీకరణాలు

శేరిలింగంపల్లిలో 'కమలం' మొదటి నుంచి గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. టికెట్ కోసం పార్టీలో ముగ్గురు తీవ్రంగా పోటీ పడ్డారు. మధ్యలో బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా జనసేన తమకు టికెట్ ఆశించింది. కానీ చివరికి బీజేపీకే సీటు దక్కింది. బీజేపీ నుంచి రవికుమార్ టికెట్ దక్కించుకున్నారు. అయితే ప్రచారం మాత్రం అంతంతే నిర్వహిం చారు. పార్టీ శ్రేణులను సైతం పెద్దగా పట్టించు కోలేదనే వాదన వినిపిస్తోంది. ప్రజల్లో తమకు బలం ఉందనే భావన, ఎలాగైనా గెలుస్తామనే దీమాతో ఉండడంతో అసలుకే ఎసరు వచ్చింది. మొదట్లో తీవ్ర పోటీ ఇచ్చే స్థాయిలో ఉన్న ఉన్న బీజేపీ.. ఇప్పుడు కనీస పోటీ ఇవ్వలేని స్థితికి చేరింది. శేరిలింగంపల్లిలో బీజేపీ పరిస్థితిపై కథనం.

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ఎన్నికల్లో గెలవాలంటే మిత్రులకంటే శత్రువులనే ఎక్కువ దగ్గర చేసుకోవాలి. సొంత పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష నాయకులను మంచితనంతో దగ్గరకు తీసుకోవాలి. కానీ ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీజేపీనికి గడ్డుకాలమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్‌కు ముందు ముగ్గురు వ్యక్తులు టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసుకున్నారు. ఎవరికీ వారే యమునాతీరే అన్న చందంగా ఉన్న నాయకులను ఒక్కతాటిపైకి తెచ్చేందుకు ఎన్నికల ఇన్‌చార్జిగా ఉన్న మునిరత్నం నాయుడు రేసులో ఉన్నవారందరి చేత జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఎవరికీ టికెట్ వచ్చినా అందరం కలసిపనిచేస్తామని రేసులో ఉన్న వారందరి చేత ఒట్టు వేయించారు. కానీ చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒత్తిడితో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉన్న రవికుమార్ యాదవ్‌కు టికెట్ దక్కడంతో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. దీనికి కారణం ప్రస్తుత అభ్యర్థినేనని అసంతృప్తులు చెబుతున్నారు.

టికెట్ దక్కించుకున్న వ్యక్తి ఎవరిని కలుపుకు పోకుండా, నార్త్ ఇండియన్ ఓటర్లను నమ్ముకొని ఒంటెద్దు పోకడలు పోతున్నారని సదరు క్యాడర్ ఆరోపిస్తున్నారు. కోర్ బీజేపీ శ్రేణులను సైతం కలుపుకొని పోనీ అభ్యర్థి వైఖరి పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థి తీరుపట్ల సీనియర్లు గజ్జెల యోగానంద్ మౌనంగా ఉండగా, మొవ్వా సత్యనారాయణ ఏకంగా పార్టీ వీడి గులాబీ గూటికి చేరాడు. మరికొందరు సైతం మౌనంగా ఉన్నారు. టికెట్ రాగానే గెలిచినమన్నా అనే అహంకారంతో అభ్యర్థి ఉన్నాడని, పాత వారికి పాతరా అన్నట్లు కనీసం వయసుకు కూడా విలువివ్వని నైజంతో పార్టీకి భంగపాటు తప్పదని బీజేపీ శ్రేణులే అంటున్నారు. ఒకవైపు ఢిల్లీపెద్దలతో పాటు, ఇతర ప్రముఖులు రాష్టానికి ప్రచారాలకు వస్తుంటే ఇక్కడ మాత్రం అందివచ్చిన అవకాశాన్ని చెజార్చుకునుటున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గడప గడపకూ బీజేపీ పేరుతో చేపట్టిన పాదయాత్ర వలన అందరిని కలిశామని, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ చేసిన సేవలు కలిసి వస్తాయని భావించి ఎవరిని కలుపుకుపోని పోకపోవడంతో బీజేపీ అభిమానులు సైలెంట్‌గా తమ పని తాము చేసుకుంటామని పేర్కొంటున్నారు.

తమకు అనుకూలంగా మార్చుకోవడంలో విఫలం..

బీఆర్ఎస్ మీద ఉన్న వ్యతిరేకతను, కాంగ్రెస్‌కు ఉన్న లోపాలను సరిచేసుకొని అసంతృప్తులను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో బీజేపీ అభ్యర్థి విఫలమయ్యాడని స్థానికంగా జోరుగా చర్చ జరుగుతోంది. ఎంత మంది సీనియర్లు, ఇన్‌చార్జిగా ఉన్న వ్యక్తులు చెప్పినా అభ్యర్థి ప్రవర్తనలో మార్పు రావడం లేదని, అదే అహంభావం బీజేపీ కొంప ముంచుతుందని కార్యకర్తలు వాపోతున్నారు. అందివచ్చిన అవకాశాన్ని చెజేతులా జారవిడుచుకుంటున్నారని సంఘ్ పరివార్, మోర్చా నాయకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. శేరిలింగంపల్లిలో కమలం వికసిస్తుందా లేదా అన్నది ముందు ముందు చూడాలి.

ఘనంగా పురుషుల దినోత్సవం

- అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

అపోలో క్యాన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఘనంగా నిర్వహించారు. 'అనంత్' అనే ప్రత్యేకమైన థీమ్ తో ఈ ఈవెంట్ జరిగిందని. అనంత్ 'ఇవన్నీ నిర్వహించినందుకు ధన్యవాదాలు' తెలిపారు. ఫ్యామిలీ పట్ల పురుషులకు ఉండే భక్తి, సమాజానికి వారు చేస్తున్న అపారమైన కృషిని ఈ వేడుకలలో జ్ఞాపకం చేసుకున్నారు. పురుషుల అంకితభావం, సపోర్ట్, వారి చుట్టూ ఉన్న ప్రపంచానికి వారు తీసుకువచ్చే సానుకూల ప్రభావాన్ని గుర్తించే రోజు ఇదని నిర్వాహకులు పేర్కొన్నారు.

శాంత బయోటెక్ వ్యవస్థాపకుడు కేఐ వరప్రసాద్ రెడ్డితో సహా సమాజాన్ని గణనీయంగా ప్రభావితం చేసిన కొందరు దిగ్గజ వ్యక్తులను సత్కరించారు. వీరిలో భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆర్ సుభాష్ రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ప్రసాద్ జీవీ రెడ్డి, ఏఐజీ హాస్పిటల్స్ చైర్మన్ (హైదరాబాద్) డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, మాజీ పోలీసు కమిషనర్ (హైదరాబాద్) సీవీ ఆనంద్, ప్రగతి ప్రింటర్స్ సీఈవో నరేంద్ర పరుచూరి, ఆదిత్య కన్‌స్ట్రక్షన్స్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ వీ కోట రెడ్డి, డార్విన్ బాక్స్ సహ వ్యవస్థాపకుడు రోహిత్ చెన్నమనేని తదితరులను ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ సంగీతారెడ్డి సత్కరించారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్స్ డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ సమాజంపై పురుషులు చూపే ప్రభావంపై దష్టి సారించడం మా ప్రయత్నం అన్నారు. ఒక తండ్రిగా, కొడుకుగా, బ్రదర్‌గా, ఫ్రెండ్ గా పురుషుడి రోల్ ఎనలేనిదన్నారు. పురుషుల విజయాలను ఈ సందర్భంగా అభినందిస్తున్నామని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా మహిళా దినోత్సవం, బాలల దినోత్సవం తదితర రోజులను జరుపుకుంటున్నామని తెలిపారు. వారందరిని గౌరవిస్తున్నామని, అందుకు వారు పూర్తిగా అర్హులని పేర్కొన్నారు. ఒక్కోసారి మిమ్మల్ని పట్టించుకునే పురుషుల గురించి ఆలోచించడం చాలా ముఖ్యమన్నారు.

సెలబ్రిటీలు, మోడల్‌లు, ఏస్ గోల్ఫ్ క్రీడాకారులు, బాల్య క్యాన్సర్‌లు నయం చేయగలవని, పిల్లలు ఇతర వ్యక్తుల మాదిరిగానే సాధారణ జీవితాన్ని గడపగలరని ప్రచారం చేసే గొప్ప కారణం కోసం ర్యాంప్‌పై క్యాన్సర్‌తో ఉన్న వారితో నడిచారు. టాలీవుడ్ బ్యూటీస్ వైష్ణవి చైతన్య, మధు షాలిని ర్యాంప్ పైకి వచ్చారు. డిజైనర్ నీతా లుల్లా కూడా ఉన్నారు. స్టాండ్ అప్ కమెడియన్ రోహిత్ స్వైన్ ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ క్రూసేడర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు.



గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేశా

- మరోసారి అవకాశం ఇవ్వండి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

కోట్లాది రూపాయలు నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేశానని,మరొకసారి అవకాశం ఇస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కుత్బుల్లాపూర్, గౌరెల్లి బాచారం, సద్దుపల్లి, తారమతి పేట, బలిజగూడ అబ్దుల్లాపూర్ మెట్ తదితర గ్రామాలలో బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, దండెం రామిరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. అంతకు ముందు గ్రామాల్లో ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ముద్దం స్వరూప వీరస్వామి, తుడుం మల్లేష్, చెరుకు కిరణ్ కుమార్‌గౌడ్, నాయకులు లెక్కల విఠల్‌రెడ్డి, ముద్ధం వెంకటేష్ యాదవ్,పెంటేష్‌యాదవ్, తొంట బాబు, సందిల ప్రవీణ్, మల్లారెడ్డి, రమేష్,శ్రీనివాస్, కొత్త కిషన్ గౌడ్, చక్రవర్తి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే మహిళల అభివృద్ధి సాధ్యం

పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే మహిళల అభివృద్ధి సాధ్యమని చేవెళ్ల పీఏసీఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామెన భీంభరత్ తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికీ తిరిగి హస్తం గుర్తుకు ఓటే వేయాలని మహిళలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మీ పథకంతో మహిళలకు నెలకు రూ.2500, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతు భరోసాతో రైతుకు ఎకరాకు ఏటా రూ. 15వేలు, కౌలు రైతులకు వర్తింపు, రైతు కూలీకి ఏటా రూ. 12వేలు వరి ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్, చేయూత, నెలకు రూ. 4వేల ఫించన్, రూ. 10లక్షల ఆరోగ్యబీమా, యువ వికాసంతో కళాశాల విద్యార్థులకు రూ.5 లక్షల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఉద్యమ కారులకు 250 గజాల స్థలం, గృహజ్యోతి, ప్రతీ ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేయనున్నట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి





నవతెలంగాణ-కందుకూరు

కాంగ్రెస్ అధికారం రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రచారంలో భాగంగా సోమవారం మహేశ్వరం నియోజకవర్గంలో కార్తీక పౌర్ణమి సమందర్భంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి, కాంగ్రెస్ మేనిఫెస్టో ఆరు గ్యారంటీలు పత్రాల బాండ్ పేపర్‌పై తన ప్రమాణ పత్రాన్ని మీడియా సమక్షంలో చదివి వినిపించారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అనే నేను ప్రమాణ పూర్వకంగా శివగంగా శివయ్య సాక్షిగా మహేశ్వరం ప్రజలకు హామీనిస్తున్నానని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌ను నమ్ముతున్నారనీ, ఈసారి వచ్చేది కాంగ్రెస్సే ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి మారుమూల పల్లెలోనూ తమకు ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులున్నారు.

మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపొందడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలి

- ప్రతి ఓటరూ హస్తం గుర్తుకు ఓటేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి





నవతెలంగాణ-మంచాల

ప్రతి ఓటరూ హస్తం గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని టీపీసీసీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమ వారం మండల పరిధిలోని బోడకొండ గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. 15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విఫలమైయ్యారని విమర్శించారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఓటరూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, టేకుల కమలాకర్ రెడ్డి, స్థానిక నాయకుల, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలిపారు.

ఎమ్మెల్యేగా భీంభరత్‌ను గెలిపించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు తౌఫిక్, ఎస్. శ్రీధర్‌గౌడ్



నవతెలంగాణ-శంకర్‌పల్లి

చేవెళ్లగడ్డపై ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి భీంభరతను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ శంకర్‌పల్లి సీనియర్ నాయకులు తౌఫిక్, ఎస్.శ్రీధర్‌గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అభివృద్ధి తప్పా, బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. నవంబర్ 30వ తేదీన చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సర్తాజ్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రైతుబంధు రాకుండా అడ్డుకున్న మంత్రి హరీశ్‌రావు

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఏనుగు జంగారెడ్డి



నవతెలంగాణ-కందుకూరు

రైతులకు రైతుబంధు రాకుండా ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అడ్డుకున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఏనుగు జంగారెడ్డి అన్నారు. సోమవారం కందుకూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ రైతులకు రైతుబంధు పడుతుందని మోసపూరి మాటలు చెప్పిన సీఎం కేసీఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావులతో ప్రచార సభలో మోసపూరిత వ్యాఖ్యలకు కేంద్ర ఎన్నికల సంఘం రైతుబంధు నిలిపివేసిందని చెప్పారు. రైతులను మోసం చేసే ధోరణిలో ఎన్నికల సమయంలో రైతుబంధు ఇస్తామని సాధ్యం కానీ హామీలిస్తూ బూటకం మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఇన్ని రోజులుగా ఇవ్వనీ రైతుబంధు ఇప్పడే ఇవ్వాలనీ తొందరా పెట్టి, రైతుబంధు ఇవ్వడం కోసం ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు పెట్టినప్పడూ ఎలక్షన్ కమిషన్ రైతుబంధు గురించి ఎన్నికల ప్రచారంలో వాడకూడదనీ, కేంద్ర ఎన్నికల అధికారులు స్పష్టంగా తెలియజేశారని గుర్తు చేశారు. ఆ మాటలకు విరుద్ధంగా మంత్రి హరీశ్‌రావు ఎన్నికల ప్రచారంలో మాట్లాడిన ఆ వ్యాఖ్యాలను పరిగణనలోకి తీసుకుంటూ, ఈసీ రైతుబంధు నిలిపివేసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రతి రైతూకు ఎకరాకు రూ.15, కౌలు రైతులకు రూ.15000, వ్యవసాయ కూలీలు రూ.12 వేలు ఇస్తామని హామీనిచ్చారు.

కేసీఆర్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

- పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-చేవెళ్ల

ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓట్లతో గుణపాఠం చెప్పాలని ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు నెలకు రూ.2500, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతు భరోసాతో రైతుకు ఎకరాకు ఏటా రూ. 15వేలు, కౌలు రైతులకు వర్తింపు, రైతు కూలీకి ఏటా రూ.12వేలు వరి ధాన్యానికి క్వింటాలకు రూ.500 బోనస్, చేయూత, నెలకు రూ. 4వేల ఫించన్, రూ.10లక్షల ఆరోగ్యబీమా, యువవికాసంతో కళాశాల విద్యార్థులకు రూ.5లక్షల సహాయం, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, ఉద్యమకారులకు 250 గజాల స్థలం, గృహజ్యోతి, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేయనున్నట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు పని చేయాలన్నారు. చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ నాలుగు రోజులు కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడితే ప్రజలకు, రైతులకు, నాయకులకు ఎంతోమేలు జరుగుతుందన్నారు.

మహమ్మాయిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-ఆదిభట్ల

ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పల్లి గ్రామంలోని శ్రీ మహమ్మాయి దేవి ఆలయంలో సోమవారం కార్తీక మాసం సందర్భంగా కాంగ్రెస్ పటేల్‌గూడ గ్రామ అధ్యక్షులు పాశం సురేందర్‌గౌడ్, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక పూజలు చేసి, భిక్ష పెట్టారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పాశం భాస్కర్ గౌడ్, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఆరుట్లలో బుగ్గ జాతర ప్రారంభం





డిసెంబర్ 12న ముగింపు..
ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
ఉపసర్పంచ్ పాండాల జంగయ్యగౌడ్

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో నిర్వహించే బుగ్గ రామాలింగేశ్వర స్వామి జాతర సోమవారం ప్రారంభమైనట్టు ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ బుగ్గ రామాలింగేశ్వర స్వామి ఉత్సవాలు ఈ నెల ప్రారంభమై, డిసెంబర్ 12న ముగుస్తాయన్నారు.ఈ 15 రోజుల్లో రంగారెడ్డి, హైదరాబాద్, నలగొండ, మహబూబ్‌నగర్ నాలుగు జిల్లాల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ తమ మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నీ సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.





కార్తీక పౌర్ణమి సందర్భంగాసోమవారం శంకర్‌పల్లి మండలంలోని చందిప్ప గ్రామంలో నెలకొన్న మరకత శివలింగాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మిప్రవీణ్‌కుమార్ దర్శించుకుని అభిషేకం చేశారు.

నవతెలంగాణ-శంకర్‌పల్లి



సీఎం కేసీఆర్ సభకు బీఆర్ఎస్ నాయకులు సోమవారం తరలివెళ్లారు. వారిలో మోకిలా గోపాల్‌చారి, షేక్ ఫరీద్, వెంకటయ్య, రాజనాయక్, నాయకులు తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-శంకర్‌పల్లి

హస్తం గుర్తుకు ఓటు వేసి మల్‌రెడ్డి రంగారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని వ్యవసాయ సహకార సంఘం మాజీ వైస్ చైర్మన్ లిక్కి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చింత పట్లలో సోమవారం ప్రజలంతా హస్తం గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కేసరి అమృత సాగర్, దొడ్ల గిరీ, సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, బొమ్మటీ శేఖర్, అజయ్ , విజయ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-యాచారం



చేయ్యి గుర్తుకు ఓటేసి, భీంభరత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండన్నోల్ల రాంరెడ్డి

నవతెలంగాణ-చేవెళ్ల

నియోజక ప్రజలందరూ చేయి గుర్తుకు ఓటేసి, కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొండన్నోల్ల రాంరెడ్డి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను కేసీఆర్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకుని ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు లూటీ చేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతి రేక విధానాలతో విసుగు చెందిన తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రేపు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తాం





- బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్
- వివిధ గ్రామాలలో ప్రచారం

నవతెలంగాణ-కందుకూరు

బీజేపీకీ ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తమను గెలిపిస్తే మహేశ్వరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని బీజేపీ మహేశ్వరం నియోజక వర్గం అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. సోమవారం కందుకూరు మండల్ కొత్తూరు, కొత్తగూడ, కందుకూరు, దెబ్బడగూడ, మఖాన్ , ముచర్ల, సాయి రెడ్డి గూడా, ఊట్లపల్లి, సార్ల రావులపల్లి, బైరాగూడ గ్రామాల్లో బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం అభ్యర్థి అందెల శ్రీరాముల యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, ఆ పార్టీ అధ్యక్షులు అశోక్ గౌడ్, ఎల్మటి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ సాదా మల్లారెడ్డి, కొత్తూరు సర్పంచ్ పల్లె వసంత కృష్ణ గౌడ్, నాయకులు నిమ్మ అంజిరెడ్డి, ఎంపీటీసీ బక్క మల్లేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

- కాంగ్రెస్ శేరిగూడ సీనియర్ నాయకులు మైలారం శ్రీనివాస్

నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్‌కు మొదటి ప్రాధన్యతతో ఓటేసి, మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ శేరిగూడ సీనియర్ నాయకులు మైలారం శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని శేరిగూడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. నవంబర్ 30న చేయ్యి గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తిరుపతయ్య, మాణిక్య రెడ్డి, మురళి, గోపాల్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు కష్టాలే..

- అధికారంలోకి రాక ముందే ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నదీ కాంగ్రెస్సే..
- రాష్ట్రంలో, ఇ.పట్నంలో అభివృద్ధి చెందాలంటే,
- ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేయ్యాలి
- ఆరుట్ల గ్రామ వార్డు సభ్యులు సద్దాంహుస్సేన్



నవతెలంగాణ-మంచాల

తెలంగాణ రాష్ట్రంలో, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆరుట్ల గ్రామ వార్డు సభ్యులు సద్దాం హుస్సేన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధికార దాహంతో అమలు కానీ హామీలతో రాష్ట్రం అధికారంలోకి రావాలని చూస్తుందని విమర్శించారు. మొన్నటి వరకు కౌలు రైతులకు, భూ యజమానులకు రైతుబంధు డబ్బులు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడేమో మాటమార్చి ఇద్దరిలో ఒక్కరికీ మాత్రమే ఇస్తామనడం దారుణమన్నారు. ముఖ్యంగా అధికారంలోకి రాక ముందే ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారనీ, ఇక అధికారంలోకి వస్తే, తెలంగాణ రాష్ట్రం అంధకారమేనని దుయ్యబట్టారు. పదేండ్లుగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని, కొత్త కొత్త ప్రాజెక్టులు నిర్మించారని, పరిశ్రమలు ఏర్పాటు చేశారని, అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, సీఎం కేసీఆర్ సహకారంతో కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మొయినాబాద్

ప్రజా ఆశీర్వాద సభకు మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల నుంచి సోమవారం బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. జై కేసీఆర్ కారు గుర్తుకే మన ఓటు.. కాలే యాదయ్యను గెలిపించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చేయాలంటూ నినాదాలతో భారీగా తరలివెళ్లారు.

జోరుగా గడ్డం ప్రసాద్ ప్రచారం

వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రచారాం జోరుగా సాగుతోంది. సోమవారం మర్పల్లి మండలం పంచలింగాల్, మర్పల్లి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రచారానికి ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి








శంషాబాద్‌లో ఎమ్మెల్యే రోడ్డు షోకు జననీరాజనం




నవతెలంగాణ-శంషాబాద్

రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి టీ.ప్రకాష్‌గౌడ్ శంషాబాద్‌లో సోమవారం నిర్వహించిన రోడ్ షో కార్యక్రమానికి ఘన స్వాగతం లభించింది. అడుగడుగునా పార్టీ శ్రేణులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో




కారు గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గెలిచిన వెంటనే సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టో అంశాలను తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. పదేండ్లలో చేపట్టిన అభివృద్ధి పనులు అంతకుముందు జరిగిన అభివృద్ధి పనులను ప్రజలు పరిశీలించాలన్నారు. తెలంగాణ రాకముందు ఎట్లుండే తెలంగాణ.. వచ్చినంక ఎట్లుందో.. చూసి ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. రాష్ట్రమంతటా కృష్ణ వాటర్ తాపిస్తామని ఎవరైనా ఊహించమా, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, ఆసరా పెన్షన్లు, దళిత బంధు మైనార్టీ బంధు బీసీబంధు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్ర శాంతిభద్రతలు చక్కగా ఉన్నాయని ఎక్కడ మతపరమైన ఘర్షణలు జరగలేదన్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి దేశ విదేశ సంస్థలు ముందుకు వస్తున్నాయని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కారు గుర్తుపై ఓటేసి తనను గెలిపించాలని, గెలిచిన వెంటనే మిగిలిన పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ గణేష్ గుప్తా మున్సిపల్ చైర్‌పర్సన్ కె.సుష్మమహేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ కౌన్సిలర్లు ఈ. అజయ్, జహంగీర్ ఖాన్, శ్రీకాంత్‌యాదవ్, విజయలక్ష్మి, వై.కుమార్, మస్రత్ జహాన్, ఏఎంసీ చైర్మన్ దూడల వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలి



- నిరంతర అభ్యాసం-స్వీయ ఆవిష్కరణతోనే అది సాధ్యం
- అవినాష్ విద్యాసంస్థల స్నాతకోత్సవంలో తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ సురెపల్లి నంద

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

సవాళ్లను ఎదుర్కోవడానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలని, నిరంతర అభ్యాసం-స్వీయ ఆవిష్కరణతోనే అది సాధ్యం అని తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ సురెపల్లి నంద అన్నారు. అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ తెలంగాణా రాష్ట్రంలో కామర్స్, మేనేజ్మెంట్ శిక్షణలో పేరు గాంచిన విద్యా సంస్థ. స్నాతకోత్సవ్ పేరుతో ఏటా నిర్వహించే అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్ విద్యాసంస్థల స్నాతకోత్సవ వేడుకలు శిల్ప కళావేదిక లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్. సురెపల్లి నంద హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశలో అలవరచుకున్న క్రమశిక్షణ ద్వార ఎన్ని సవాళ్లనైన ఎదుర్కొని విజయం సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా అవినాష్ విద్యా సంస్థలు దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా, కళాశాల వ్యవస్థాపకులు డా.అవినాష్ బ్రహ్మదేవర కు అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో విశిష్ట అతిథి ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, బాధ్యతాయుతమైన పౌరులను తయారు చేయడంలో అధ్యాపకుల పాత్ర గొప్పదని కొనియాడారు. కామర్స్ గురు, అవినాష్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డా.అవినాష్ బ్రహ్మదేవర మాట్లాడారు.. క్రమశిక్షణ, పట్టుదలతో పనిచేస్తే జీవితంలో విజయం సాధించడం సులభమని అన్నారు. ఈ రోజుకి 12 బ్రాంచ్‌లు, 20000 మందికి పైగా విద్యార్థులు, 750 మంది కి పైగా అధ్యాపకులు, సిబ్బందితో విజయవంతంగా, ఉత్తమమైన విద్యా ప్రమాణాలతో, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని, ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ బ్రాంచ్‌లలో ప్రథమ స్థాయిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులని బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.

మాదిగలను రాజకీయంగా సమాధి చేస్తున్న బీఆర్ఎస్

- మాదిగ దండోరా అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బీఆర్ఎస్ పార్టీ మాదిగలను రాజకీ యంగా సమాధి చేస్తుందని మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు దోమల మల్లేష్ మాదిగ ఆరోపించారు.సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రకుల పేదల ఉన్న త చదువులకు సంక్షేమ హాస్టల్ భవనాలను నిర్మించి భోజన వసతులు కల్పించారని గుర్తు చేశారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో కొత్తగా హాస్టల్స్‌ను నిర్మించకపోగా ఉన్న హాస్టళ్లను నిర్వీర్యం చేసి చాలీచాలని వసతులతో ప్రైవేట్ బిల్డింగ్‌ల్లో లక్షల రూపాయలు అద్దెలు చెల్లిస్తూ సాంకేతిక కారణాలు చూపించి ప్రభు త్వ బిల్డింగ్‌లను ఖాళీ చేయించారని ఆరోప ంచారు. బీజేపీ ప్రభుత్వం దళిత వర్గానికి చెందిన బంగారు లక్ష్మణ్ పార్టీ నిర్ధాక్షిణీయంగా జాతీయ అధ్యక్ష పదవి నుంచి తొలగించారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్ర కుల పేదలకు దేశంలో ఇందిరమ్మ ఇచ్చిన ఇండ్ల స్థలాలు, పొలాలు, ఉన్నత స్థానంలో డాక్ట ర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఉప ప్రధానిగా చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని కొనియా డారు. అందుకే మాదిగ దండోరా చరిత్ర ఆధారంగా కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మాటలు మరొకసారి నమ్మకుండా బీజేపీ, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించి, కాంగ్రెస్‌ని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అధిక మెజా ర్టీతో గెలిపించాలని మాదిగలకు ఆయన పిలు పు నిచ్చారు. మాదిగ దం డోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ శ్రీధర్, ఉపాధ్యక్షులు ఈదుల పరుశు రాములు, మీనా పాల్గొన్నారు.